




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 21, మే, 2023 | 16 పేజీలు













అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి : ఎర్రబెల్లి 16లో..

## ఉపాధి కూలీ రోజుకు డెబ్బై మాత్రమే!



2లో..

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల నిరసన..

బినామీ పేర్లతో కూలీలకు నష్టం

పనికి రాని వారికి సైతం మస్టర్లు

ఉపాధి పనులపై అధికారుల పర్యవేక్షణ కరువు

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు బేష్

హోంమంత్రి మహమ్మద్ అలీ 2లో..







## కార్మికశాఖలో జరుగుతున్న అవినీతిపై జడ్పీసమావేశంలో నిలదీత



2లో..

విచారణ చేపట్టి తగుచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య
















# కార్మికశాఖలో జరుగుతున్న అవినీతిపై జడ్పీసమావేశంలో నిలదీత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కార్మికశాఖలో జరుగుతున్న అవినీతిపై జడ్పీటీసీలు జిల్లా జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో నిలదీశారు. శనివారం జడ్పీ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా సమావేశంలో జడ్పీటీసీలు కార్మిక శాఖలో జరుగుతున్న అవినీతిపై మాట్లాడుతూ కార్మికశాఖ అందిస్తున్న సంక్షేమ ఫలాలను సాధారణ ప్రజలకు అందించాలంటే డబ్బుపెట్టి మరీ తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఈసంఘటనపై తగు కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకుని నిరుపేద ప్రజలకు అవినీతికి తావులేకుండా సంక్షేమ ఫలాలను అందించాలని జనరల్ బాడీ సమావేశంలో జడ్పీటీసీలు కలెక్టర్‌ను కోరారు. అసంఘటిత కార్మికులతోపాటు గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సంక్షేమ ఫలాలను పొందాలంటే రూ.30వేల సహాయ సంక్షేమానికి రూ.10వేలు లంచంగా పెట్టాల్సి వస్తుందని, లక్షా 30వేల రూపాయలు సహాయ సంక్షేమం కావాలంటే రూ.50వేలు వరకు అధికారులకు ముడుపులు పెట్టాల్సి వస్తుందని వారు ఆరోపించారు. ఈవిషయంపై కలెక్టర్ శివలింగయ్య స్పందించి విచారణ చేపట్టగా సదరు కార్మికశాక అధికారి గ్రామాలలో ఏజెంట్లను పెట్టుకొని మరీ ఈ వ్యవ్థకు వత్తాసు పలుకుతున్నారని, ఇందుకు నిదర్శనంగా ఓ బాధితుడి వివరాలతోపాటు బాధితుడితోనే కలెక్టర్‌కు ఫోన్‌లో సాక్ష్యాలను వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్మికశాఖ ద్వారా ప్రజలకు అందుతున్న లబ్ధిపై వెంటనే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఎక్కడ అవినీతికి తావులేకుండా చూడాలని హెచ్చరించారు. అంతేగాకుండా ఇంతవరకు జరిగిన అవినీతిపై ప్రత్యేకంగా విచారణ చేపట్టి తగుచర్యలు తీసుకుంటానని జడ్పీటీసీ సభ్యులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

**-ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు..: కలెక్టర్**

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ వ్యూహం ద్వారా ముందుకు వెళ్లామని ప్రత్యేక బృందాలు నియమించి ప్రతీరోజు టెలీకాన్ఫరెన్స్‌లు, సమావేశాలు రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తున్నామని వారం రోజుల్లో పూర్తి లక్ష్యం చేరేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. జిల్లాలో అన్ని విభాగాల ద్వారా జరిగే అభివృద్ధి పనులు సమయానుకూలంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, ప్రజలకుఅ ందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని సంబంధిత అధికారులు అందరికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ సభ్యులు లేవనెతినతన అంశాలకు శాఖలవారీగా అధికారులు సమాధానం తెలుపగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకోసం వెళ్లి జిల్లా అధికారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జడ్పీ సీఈవో ఎన్.వసంత, జిల్లా పరిషత్ సభ్యులు, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు బేష్ : హోంమంత్రి మహమ్మద్ అలీ

**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తగ్గిన నేర చరిత్ర**
**ఫ్రెండ్లీ పోలీసులు నినాదంతో ప్రజల మమేకం.**
**నాలుగు పోలీస్ స్టేషన్ నూతన భవనాల ప్రారంభం.**
**మంత్రి పర్యటనతో పోలీసుల భారీ బందోబస్తు**

**టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త**
శాంత్రి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర హోంశాఖ మంత్రి ముహమ్మద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను ఆయన డిజిపి అంజన్ కుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్ యఅతిథులుగా హోంశాఖ మం త్రి మహమ్మద్ అలీ, డిజిపి అంజన్ కుమార్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థను పటిష్టపరిచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం శాంతిభద్రతల విషయంలో సమూలమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. ప్రెండ్లీ పోలీసుల నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు పోలీసులకు దగ్గరయ్యారని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం షీ టీములు ఏర్పాటు చేయడం క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణ స్థాయి నుండి పట్టణాలు వరకు సిసి కెమోరాలు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో నేర చరిత్రను పూర్తిగా చేయడం జరిగిందని, దీంతో నేర చరిత్రను పూర్తిగా నిర్మూలించగలిగామని చెప్పారు. గతంలో ఇరుకు గదుల్లో కొనసాగిన పోలీస్ స్టేషన్లకు కోట్లాది రూపాయల వెచ్చింది ప్రభుత్వం ప్రస్తుతం స్టార్ హోటల్లో లాంటి సదుపాయాలు కలిగిన నూతన భవనాలను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఒక్కోక్క పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులతో అన్ని అంగులతో భవన నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని చెప్పారు. పోలీసులకు నూతన వాహనాలను అందించి, పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ కోసం నిధులను కేటాయించడం జరుగుతుందని చెప్పారు. నీళ్ల నిధులు నియమకాలు సాధన కోసం సాగిన పోరాటంలో సీఎం కేసిఆర్ ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని హోంమంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర సాధనకు 24గంటల పాటు విధ్యుత్తు అందుతుందని కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టును నిర్మించుకొని తెలంగాణ రాష్టాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించుకొని, సీఎం కేసిఆర్ రైతును రాజులను చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు చట్టాల పై అవగాహన కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం అజ్ఞాతంలో ఉన్న మవోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించి, ప్రశాంత వాతావరణాన్ని ఏర్పరుచుకోవాలని కోరారు. అనంతరం బలిమెల, కాళేశ్వరం పోలీస్ స్టేషన్లను టేకుమట్ల పోలీస్ స్టేషన్ నుండి హోమ ంత్రి ప్రారంభించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కే దామోదర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంని పసునూరి దయాకర్ జెడ్పిచైర్మన్ జక్కు శ్రీహర్షిని, కలెక్టర్ భవిష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎస్పీ రాములు, సీఐ వేణు చందర్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ సరోత్తంరెడ్డి, ఎంపిటిసి ఆది సునిత రఘు, ఎస్సై చల్లరాజు, పోలీస్ సిబ్బంది ప్రజాప్రతినిధులు, పాల్గోన్నారు.

# హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో 14 రకాల రక్తపరీక్షలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ఇటీవల రూపుదిద్దుకున్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లలో 14 రకాల రక్త పరీక్షలు 98 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో జన ఆరోగ్య సమితి (జేఏఎస్) కమిటీ సమావేశం ఎంపీపీ రేసులక్ష్మీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మండల అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల పాల్గొనగా సమావేశాన్ని ఉద్దేశించి డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. పీహెచ్‌సీ పరిధిలోని మంగువాయిబాడువా ఆర్లగూడెం, లచ్చిగూడెం, మారాయిగూడెం, సబ్ సెంటర్‌లను హెల్‌వెల్‌నెస్ సెంటర్‌లుగా రూపుదిద్దుకున్నాయని ఈ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రజలకు అందుబాటులో వివిధ రక్తపరీక్షలు, ప్రాథమిక చికిత్సలు నిర్వహిస్తారని ఆయన కమిటీకు తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, తహసిల్దార్ జీ.ప్రతాప్, ములకపాడు సర్పంచ్ కల్లూరి దేవీ, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీ రోజుకు డెబ్బై మాత్రమే..!



**మల్హర్‌రావు, మే 20, ప్రభాతవార్త**
తాము అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం మండుతున్న ఎండలో కందకాలు తవ్వుతున్న ప్రభుత్వం అందించే రోజువారీ కూలీ రూ.272పడటం లేదని, వారానికి కేవలం రూ.450నుంచి రూ.650వరకు మాత్రమే వస్తుందని శనివారం మండలకేంద్రమైన తాడిచర్ల ఉపాధి హమీ పని ప్రదేశం అయిన ఊర చెరువు వద్ద టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను నిలదీసీ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ట్రాక్టర్‌లో సుమారు వంద మంది కూలీలు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ బినామీ కూలీలతో కుమ్మక్కై 50మంది కూలీలు పని చేస్తే మరో 50మంది బినామీ పేర్లను రాస్తున్నారని ఆరోపించారు. అధికారులు సూచించిన కొలతల ప్రకారం పనులు చేసిన తమకు నష్టం జరుగుతుందన్నారు. వారం రోజులు పని చేస్తే ట్రాక్టర్ కిరాయికి రూ.200పోను రూ.450మాత్రమే మిగలడంతో రోజుకు రూ.70మాత్రమే పడుతున్న పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీ రూ.272 అని చెబుతున్న ప్రకటనలు పేపర్లకే పరిమితమని క్షేత్రస్థాయిలో మాత్రం ఉపాధి కూలీ ఉత్త రూ.70 అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని, టెక్నికల్ అసిస్టెంట్‌ను విధుల నుండి తొలగించాలని కూలీలు ఆందోళన నిర్వహించారు. ఈవిషయంలో అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే మరి.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:**
టీయుడబ్ల్యూజె(టీజెఎఫ్)హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు రెండో విడత అక్రిడేషన్ కార్డులు మంజూరు, మార్పులు చేర్పులు, ఇళ్ళ స్థలాల పంపిణీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టుల సమస్యలను అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ శీలం శ్రీనివాసరావు సమక్షంలో వివరించారు. ఎంతో కాలంగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు రెండో విడత అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏరాపటు చేసి సత్వరమే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అక్రిడేషన్ కార్డులు మార్పులు చేర్పులకు సంబంధిచిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. అదనపు కలెక్టర్ కర్ణాటి వెంకటేశ్వర్లు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని, అంతేకాకుండా సోమవారం యూనియన్ నాయకులు అక్రిడేషన్ సభ్యులు కూడా జిల్లా కలెక్టర్‌ను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోవింద్, చంద్ర నరసింహారావు, తోటమల్ల బాలయోగి, కాటా సత్యం, యూనియన్ నాయకులు రవికుమార్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ పోస్టర్లు విడుదల

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండలంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ పోస్టర్‌లను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గత నెల ఏప్రిల్ 14వ తేదీన రాజ్యాంగ, రూపశిల్పి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 33 జిల్లాలో, బిజేపీ హటావో దేశ్‌కో బచావో నినాదాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ప్రజాసమస్యలు పరిష్కారానికై ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోడు సాగుదారుల పట్టాలపై రాజ్యాంగ లౌకిక వ్యవస్థ పరిరక్షణకై, ప్రజాపోరు యాత్రలు నిర్వహించడం జరిగిందని, యాత్రల ముగింపు సందర్భంగా జూన్ 4న ఛలో కొత్తగూడెం సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను లక్షమందితో సభను నిర్వహిస్తున్నామని , దేశ సమగ్రత సమైఖ్యత, రాజ్యాంగ లౌకిక వ్యవస్థ పరిరక్షణకై సీపీఐ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిందని అన్నారు. అధిక ధరలకు వ్యతిరేకంగా జనం సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సీపీఐ మండల కార్యదర్శి నూప సోతయ్య, సహాయ కార్యదర్శి కొంగూరి రాము, సాయి, తేజ, తెల్ల (బుజ్జి), ప్రసాద్, పకల సాంబ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతు వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, మే20 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల పురుగుల మందుతాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని చంద్రుతండాలో శనివారం చోటుచేసుకుంది. సీఐ అల్లె రాఘవేందర్ కథనం ప్రకారం.. చంద్రుతండాకు చెందిన బానోతు సుమన్ (27) అనే వ్యక్తి గతంలో ప్రైవేటు జాబ్ చేసేవాడని, జీతం సరిపోక గత రెండు సంవత్సరాల నుంచి తన గ్రామంలోనే వ్యవసాయం చేస్తున్నాడని తెలిపారు. సుమన్ కొద్దిరోజుల క్రితం కుటుంబ పోషణ కోసం బంగారం తాకట్టుపెట్టి బ్యాంక్‌నుంచి డబ్బులు తీసుకున్నాడని, అయినా కుటుంబ పోషణకు భారంగా మారడంతో



ఈనెల 16న మధ్యాహ్నం తమ వ్యవసాయ బావివద్ద పురుగుల మందుతాగి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు విషయం చెప్పడం జరిగిందన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు అతనిని ఆస్పత్రికి తరలించారని తెలిపారు. కాగా, చికిత్స పొందుతూ సుమన్ శనివారం మృతిచెందాడని పేర్కొన్నారు. మృతుడికి భార్య బానోతు స్వాతి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పాఠశాలకు దగ్గరలో ఉన్న బెల్టుషాపులను తొలగించాలి



నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త పాఠశాలలకు దగ్గరలో ఉన్న మద్యం విక్రయించే బెల్టుషాపులను వెంటనే తొలగించాలని కోరుతూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రంగాపురం గ్రామ సర్పంచ్ చీకటి ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు అతిసమీపంలో ఉన్న బెల్టుషాపుల వల్ల వారికి ఇబ్బంది కలుగుతుందని దీని కోసం వెంటనే పాఠశాలకు అందుబాటులో ఉన్న బెల్టుషాపులను తొలగించాలని వారు కోరారు. గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలలకు దగ్గరలో ఉన్న బెల్టుషాపులను తొలగించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రస్తుతం తొలగించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు దగ్గరలో ఉన్న బెల్టుషాపులు తొలగించిన విషయం విధితమే అని ప్రస్తుతం అలాగే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వరికి కోర్నేల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మండల అధ్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్నను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం మరోసారి పరామర్శించారు. వెంకన్న తల్లి తారమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు ఆమె దశదిన కర్మ వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, అమ్మురాజేష్, కుసుమ నరేందర్, ఐలయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధుంపురంలో అభివృద్ధి పనులను పరిశీలించిన డీపీవో

నర్సంపేట, మే 20, ప్రభాతవార్త మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో డీపీవో కే.కల్పన శనివారం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, డంపింగ్ యార్డులతో పాటు పల్లెదావఖాన నిర్వాహణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా రాజపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపో సునిల్‌రాజ్, సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సహకారం





చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త పాందాసిని ఫౌండేషన్ సాయిబాబా షిరిడి వారి సహకారంతో కోనాపురం గ్రామంలోని నిరుపేద పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, నోట్‌బుక్స్, కంబాక్స్‌లు, పలకలు, పెన్నులు, పలు రకాల పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్దే సుజాత సారంగం, సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి, ఉపసర్పంచ్ నర్సింహారావు, వార్డు మెంబర్లు, చిలువేరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు



గోవిందరావుపేట ప్రభాతవార్త: పసర గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు గ్రామసర్పంచ్ ముద్దబోయిన రాము, కార్యదర్శి పూజెం శరత్‌బాబు తెలిపారు. శనివారం పసర గ్రామ వీధుల్లో పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టినట్లు, అదేవిధంగా పంచాయతీ వ్యాప్తంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మానుష్యంగా పడు చేసిన ప్రదేశాలను గుర్తించి ప్రజలకు అనుకూలంగా మార్చనున్నట్లు తెలిపారు. ఈనెల 22 వరకు కొనసాగే ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సలహాలు, సూచనలు శ్రమదానంతో విజయవంతంగా ముగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిపి సిబ్బంది కుమార్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## అన్నదాతలకు అండగా తెలంగాణ ప్రభుత్వం



దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త ఆరుగాలం కష్టపడ్డ రైతన్నకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో శనివారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను వేరే ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారుల వద్దకు వెళ్లి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఎంఆర్వో సంపత్‌కుమార్, సర్పంచ్‌లు, పాండవుల సురేందర్, అంకెల్లి సునిత రవి, రేవూరి నారాయణరెడ్డి, ఎంపిటిసి మామునూరి సుమన్, ఉపసర్పంచ్ బొమ్మగాని రాజబాబు, ఏవో విశ్వశాంతి, డైరెక్టర్లు గోసంగి పురుషోత్తం ముకిడె ప్రభాకర్, సంజీవరావు, సిబ్బంది సోమ ఓంకార్, సుధాకర్, నవీన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఉపకేంద్రానికి భూమిపూజ



దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త మండల కేంద్రంలో ఆరోగ్య ఉపకేంద్రం భూమిపూజను సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి శనివారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్‌సెంటర్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ఏఈ రత్నాకర్, నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల మమత రాజు, హెచ్ఇవో సాంబయ్య, ఏఎఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు సునిత, ఆంధ్రు రత్నాకర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## బోజ్యానాయక్‌తండాలో పిడుగుపడి వ్యక్తి మృతి



నర్సంపేట, మే 20, ప్రభాతవార్త మండలంలోని బోజ్యానాయక్‌తండాకు చెందిన బానోతు సుమన్ పిడుగుపడి శనివారం సాయంత్రం మృతిచెందారు. డివిజన్ వ్యాప్తంగా భీభత్సమైన ఈదురు గాలులు, వడగండ్ల వాన రావడంతో వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తుండగా పిడుగుపడటంతో సుమన్ అనే వ్యక్తి అనే మృతిచెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. సుమన్ మృతితో తండాలో విషాదం నెలకొంది.

# కాటారం వార్త

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఇండ్లు దగ్ధం

**-రూ.22లక్షల ఆస్తి నష్టం**

**-పలువురు నాయకుల పరామర్శ**

**-బాధితులను ఆదుకోవాలని డిమాండ్**

చిట్యాల, మే 20, (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మూడు ఇండ్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో శనివారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దానవేణి ఐలమ్మ, తిరుపతి ఇండ్లు దగ్గరదగ్గరగా ఉన్నట్లు తెలిపారు. తొలుత ఐలమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు లేచినట్లు తెలిపారు. గమనించిన గ్రామస్థులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ చల్లారలేదని చెప్పారు. మంటలు ఎగసిపడి గాలికి తిరుపతి ఇల్లు సైతం



అంటుకొని కాలిపోయిందని తెలిపారు. తిరుపతి ఇంట్లో ఉన్న గ్యాస్ పేలి సమీపంలోని చింతనిప్పుల దశరథం ఇంటిపై పడిందని తెలిపారు. ఈసంఘటనతో దశరథం ఇల్లు సైతం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయిందని బాధితులు విలపిస్తూ చెప్పారు. ఈసంఘటనలో దశరథం అనే బాధితుడికి రూ.12లక్షల ఆస్తి నష్టం జరిగిందని, దానవేణి తిరుపతికి రూ.11.50లక్షల ఆస్తి నష్టం, ఐలమ్మకు రూ.1.30లక్షల ఆస్తి నష్టం జరిగిందని ఆర్ఐ రాజు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం నష్టపోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావులు డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సర్పంచ్ చింతల శ్వేత-సుమన్ బాధితులను పరామర్శించి ఒక్కొక్కరికి 25కిలోల బియ్యం చొప్పున, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, గూట్ల తిరుపతి, జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ప్రత్యేకాధికారి

మహాముత్తారం, మే 20, (ప్రభాతవార్త)



మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర రావు పాల్గొని పలు సూచనలు చేశారు. ఇంకుడు గుంతలు, రోడ్డుల పరిశుభ్రతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పనులలో పురోగతి సాధించాలి

**-ఇంచార్జ్ యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

మహాముత్తారం, మే 20, (ప్రభాతవార్త)



ఉపాధి పనుల కార్యక్రమాల పనులపై పురోగతి సాధించాలని మహాముత్తారం ఇంచార్జ్ యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. శనివారం మండలంలో యంపిడిఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ కార్యకలాపాలు, లేబర్ మొబలైజేషన్, మస్టర్ వేరిఫికేషన్, ఎన్‌యంయంయస్ హాజరు యాప్, వేజ్ రేట్లు మెరుగుదల, సకాలంలో చెల్లింపు, అమృత్ సరోవర్ పనుల సంపూర్తత, 100/నర్సరీలు, యంఎల్‌పిపి పనులపై పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈసమావేశంలో యంపిడిఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, మే 20, (ప్రభాతవార్త)



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితుడు దానవేణి తిరుపతికి అయ్యప్ప ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శాంతినగర్‌లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి తిరుపతి ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. తిరుపతి అయ్యప్ప ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కావడంతో సభ్యులు స్పందించి రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు స్పందించి ఇండ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు కోరారు. కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

మహాముత్తారం, మే 20, (ప్రభాతవార్త)

మద్యానికి బానిసవ్వడంతో తండ్రి మందలించాడని ఓయువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలకేంద్రానికి చెందిన మార్క తేజ(26) అనే యువకుడు ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. దీంతో పలుమార్లు తండ్రి మందలించిన ఆయువకునిలో మార్పు రాలేదు. శనివారం యువకుని తండ్రి మద్యం తాగవద్దని మరోసారి మందలించడంతో ఆయువకుడు ఇంటి సమీపంలోని టేకు చెట్టు వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చెట్ల వద్దకు మలవిసర్జనకు వెళ్లిన తండ్రి చెట్టుకు వేలాడుతున్న కొడుకును చూసి కేకలు వేశాడు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం..

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-రెండు డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు**

**-రూ.10వేల తక్షణ ఆర్థిక సహాయం**

**-నిత్యావసర సరుకుల పంపిణీ**

చిట్యాల, మే 20, (ప్రభాతవార్త)



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించి ఓదార్చారు. తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలు బాధితులకు అందజేశారు. నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రమాదం జరిగిన సంఘటనను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంలో మూడు ఇండ్లు దగ్ధం కావడం బాధాకరమన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రెండు డబుల్ బెడ్ రూమ్‌లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచ్ చింతల శ్వేత-సుమన్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఉన్నారు.

## పంటలు కోల్పోయిన రైతులు అధైర్యపడొద్దు

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-112మంది రైతులకు రూ.8.37లక్షల పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ**

చిట్యాల, మే 20, (ప్రభాతవార్త)



అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్యపడొద్దని, నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరిపల్లి, వరికోల్‌పల్లి, అందుకుతండ గ్రామాలలో పంటలు నష్టపోయిన 112మంది రైతులకు రూ.8.37లక్షల పంట నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుందని చెప్పారు. విత్తనాలతో మొదలుకొని, ఉత్పత్తులను కొనేవరకు రైతుల బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకొని రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని స్పష్టం చేశారు. గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించినట్లు పేర్కొన్నారు. గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ భూముల పట్టాల కోసం రైతుల సమస్యలను సిఎం కేసిఆర్‌కు వివరించడం జరిగిందని, అతి త్వరలో భూసమస్యను పరిష్కరించి, అర్హులైన వారందరికీ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, చిట్యాల, టేకుమట్ల జడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, సర్పంచ్‌లు సాంబమూర్తి, భాస్కర్, ఎంపిటీసీ కట్టెకోళ్ల రమేష్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

మొగుళ్లపల్లి, మే 20, (ప్రభాతవార్త)

సబ్సిడీపై జీలుగ విత్తనాలను రైతులకు అందజేయడం జరుగుతుందని కావున మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి పింగిలి సురేందర్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 65శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, పచ్చి రొట్ట ఎరువుగా జీలుగా ఉపయోగపడుతుందని, భూములు సారవంతమై పంటదిగుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విత్తనాల కోసం మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో గానీ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలి




***ఎడ్యుకేషన్ కేయూ, మే20 ప్రభాతవార్త :***
తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ ఫార్మసి కళాశాల ముందు ధర్నా చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు జరపుల చందులాల్, డాక్టర్ టి.నాగయ్య, వందన, డా.అనిల్‌కుమార్, డా.సంగీత్‌కుమార్, డా.లక్ష్మారెడ్డి, డా.నరసింహులు,డా.చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్‌రావు, డా.చంద్రశేఖర్, డా.ఓ.రవీందర్, డా. గడ్డంకృష్ణ, ప్రసన్నరాణి, లక్ష్మీ, డా.కల్పన, ప్రసన్న, స్వప్న, మంజుల, లక్ష్మణ్‌నాయక్, సంతోష్, డాక్టర్ రామచందర్, వాణి, దయాకర్, సౌజన్య, లక్ష్మీ, శ్రీలత, రాజశ్రీ, శిరీష, యశ్వేంధర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎంపిడివో కార్యాలయాన్ని

# ప్రారంభించిన హోంమత్రి మహమ్మద్ అలీ

***టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త***
నూతనంగా ఏర్పాటైన టేకుమట్ల మండలానికి మంజూరైన ఎంపిడివో కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలు మండాలలను 2016 అక్టోబర్ 11వ తేదిన ప్రకటించినప్పటి నుండి టేకుమట్ల ఎంపిడివో కార్యాలయం లేక వైద్య ఆరోగ్య శాఖ సంబందించిన సబ్ సెంటర్లో ఎంపిడివో పరిపాలన విభాగం పని చేసిందని, ఇటీవల కాలంలో ఎంపిడివో కార్యాలయం లేక పరిపాలన విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాను కోరగా ఎంపిడివో తాత్కాలిక భవన నిర్మాణం కోసం 28లక్షల రూపాయల మంజూరు చేశారని, అట్టి భవనాన్ని గ్రామ పంచాయితీ పై అంతస్తులో నిర్మించడం జరిగిందని, టేకుమట్ల నూతన పోలిస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా చేసిన హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి జెడ్పిచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపిడివో పనస అనిత, ఎంపిఓ సురేష్, టేకుమట్ల సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి సభ్యులు అది సునిత రఘు, ఆయా గ్రామాల సర్పచులు ఎంపిటిసీలు పాల్గొన్నారు.

# భార్యపై పెట్రోల్ పోసి నిప్పటించిన భర్త

**-భార్య పరిస్థితి విషమం**

**-మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలింపు**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



***చుంచుపల్లి, ప్రభాతవార్త :***
విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న సైదులు, కావేరీలకు నలుగురు సంతానం సైదులు కష్టపడి మేషన్‌ను పనిచేస్తూ నలుగురి సంతాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆ క్రమంలో పెద్ద కుమార్తె పెళ్ళికి ఎందగడంతో గార్ల మండలంలోని భూక్యా శ్రీధర్‌కు ఇచ్చి గత సంవత్సరం వివాహము. మూన్నాళ్ళ ముచ్చటగా



వారి ఇరువురి సంసారం ముందుకు సాగలేదు తరుచూ వారికి గొడవలు జరుగుచుండటంతో తండ్రి పెద్దల సమక్షంలో రెండు మూడు సార్లు పంచాయతీ ఏర్పాటు చేశారు. అయినా భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు తట్టుకోలేక తల్లి ఇంటికి 6 నెలల క్రితం విద్యానగర్ కాలనీలోని నివాసానికి చేరుకుని భర్తకి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో భూక్యా శ్రీధర్ పథకం ప్రకారం ముందే భార్యని హతమార్చాలన్న ధృడ సంకల్పంతో తన వెంట పెట్రోల్ బాటిల్ మరియు లైటర్ తీసుకుని వచ్చి భార్య స్నేహను బయటకు రమ్మని గొండవకు దిగడంతో ఇరువురి మధ్య గొడవ ముదిరి ముందే తీసుకువచ్చిన పెట్రోల్‌ను ఆమెపై పోసి లైటర్‌తో వెలిగించాడు. ఈ క్రమంలో మంటల్లో చిక్కుకుని ఆర్తనాధాలతో స్నేహ మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా ఆ ప్రదేశం అంతా భయబ్రాంతులకు గురై చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా నిందితుడు అక్కడి నుండి పరారవ్వడంతో స్థానికులు, పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని హుటాహుటిన జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్‌లు పరీక్షించిన అనంతరం భూక్యా స్నేహకు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారని చుంచుపల్లి ఎస్సై సుమన్ తెలిపారు.




## ప్రొ.కట్ల రాజేందర్, ప్రొ.అమరవేణిలకు శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకులు

***ఎడ్యుకేషన్ కేయూ, మే20 ప్రభాతవార్త :***



కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో నూతనంగా నియమించబడిన ప్రొఫెసర్ కట్ల రాజేందర్ చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, ప్రొఫెసర్ పి.అమరవేని, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ గా నియమించబడి చార్జ్ తీసుకున్నందుకు ఇరువురిని కాకతీయ యూనివర్శిటీ అనుబంధ కళాశాలలోని కామర్స్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పార్ట్‌టైం అధ్యాపకులు శనివారం కలిసి మొక్కలను బహుకరిస్తూ పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ ఎ.సురేష్, డాక్టర్ కె.సాయి, శరణ్, డాక్టర్ ఎ.సునీత, కె.సోమశేఖర్, డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకురుమలకు మూడు వేలు పెన్షన్ ఇవ్వాలి

***రాయపర్తి, మే 20, ప్రభాతవార్త***




59 సంవత్సరాలు పైబడిన గొల్ల కురుమలకు 3వేల రూపాయలు పెన్షన్ కేటాయించాలని, గొర్రెల పంపిణిలో భాగంగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ మే 22న వరంగల్ కలెక్టర్ ఆఫీసు ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చట్లా మల్లయ్య జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలో యాదవ సంఘం గ్రామ అద్యక్షులు మర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మహా ఆ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చల్ల మల్లయ్య, పరికి మధుకర్ హాజరై మాట్లాడుతూ వరల్డ్ కంపెనీలో సరైన న్యాయం గొల్ల కురుమలకు జరగాలంటే నగదు బదిలీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందు మల్లేష్‌యాదవ్, నాగుల రాంబాబు, బండి లింగన్న, కుంట రమేష్, చందు లింగన్న, కసరబోయిన సంపత్, కుంట రాంబాబు, వేల్పుల రాజు, చిన్నాల యాకన్న, కుంట రాంమూర్తి, కసరబోయిన ఐలయ్య, చందు మల్లయ్య, చందు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవాగాహన

***టేకుమట్ల, మార్చి 25, ప్రభాతవార్త***
మండలంలోని సోమనపల్లి గ్రామంలో పోషణ పక్షం వారోత్సవాల సందర్భంగా అంగన్‌వ్వాడి టీచర్ దూడపాక తిరుమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలపై సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ ఐరన్ సంబంధించిన ఆహార పధార్థాలు, ఆకుకూరలు, రాగులు కొర్రలు, సామల, అరికలు జొన్నలు, సజ్జలు లాంటి చిరుధాన్యాలు ప్రతిరోజు తింటే ఏ వ్యాది అయినా అరు నెలలాల్లో నిర్మూలించుకోవచ్చు, అని అన్నారు. చిరుధాన్యాలు పోషకాలు ప్రతిరోజు మనం తీసుకొనే ఆహారంలో ఉండేలా చూసుకోవాలని పోషకాహారం పోషక విలువలు న్యూట్రి గార్డెన్స్ పెంచుకోవాలని మహిళలో, కిషోరబాలికలో, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆశ కార్యకర్త వలుస రమ, ఆయా రాజమ్మ, గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు

**-అర్ధరాత్రి భయభ్రాంతులకు గురి చేయడం తగదు**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య**

**నర్సంపేట, మే 20, ప్రభాతవార్త**

రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులతో కుమ్మక్కై అర్ధరాత్రి పోలీసులను భూకబ్జాదారులను పంపించి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్అండ్బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారులోని 601/1 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో పేదలు రెండున్నర సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ భూమి ప్రభుత్వానికి సంబంధించిందని సిపిఎం పార్టీ నాయకుల మీద నర్సంపేట ఎంఆర్వోకు కేసు పెట్టడం జరిగింది. అంతేకాకుండా ఇది ప్రభుత్వ భూమి అని జిల్లా ఎడి సర్వేయర్, ఆర్డీవో, ఎంఆర్వో సమక్షంలో ప్రభుత్వ భూమి అని హద్దురాళ్లు పాతడం జరిగింది. ఇది ప్రభుత్వ భూమిని అని నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు అనేక ఇబ్బందులు పడుతూ నివసిస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో వచ్చినటువంటి వడగండ్ల వర్షాల గాలి దుమారానికి పేదలు వేసుకున్న గుడిసెలు పునర్‌నిర్మించుకుంటున్న వాటిని ఆపాలని అధికారులు పోలీసులను పంపించి పేద ప్రజలకు భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూములను రాజకీయ పలుకుబడి భూకబ్జాదారులు ఆక్రమిస్తూ, అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే వాటి జోలికి పోనటువంటి అధికారులు పేదలు గుడిసెలు వేసుకున్న దగ్గరికి పోలీసులను పంపించి గుడిసెలు ఆపమని అనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే నర్సంపేట పట్టణంలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రయించుకున్న, ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్న వారి పేర్లతో సహా మీకు అందిస్తాం ముందు వాటిని కాపాడండి అని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. నిన్న అర్ధరాత్రి పేదలు వేసుకున్న గుడిసెల ప్రాంతానికి పోలీసులతో భూకబ్జాదారులు కలిసి రావటం ఏమిటని అన్నారు. పోలీసులు అధికారుల ఫిర్యాదు మేరకు వచ్చారా కబ్జాకోర్ల పక్షాన వచ్చారా అని అర్థం కావడం లేదన్నారు. రెవిన్యూ అధికారులు, భూకబ్జాదారులతో కుమ్మక్కై పేదలను భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని



అన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపించే వరకు వారిని ఇబ్బంది పెట్టకూడదని హైకోర్టు నుండి ఉత్తర్వులు ఉన్నప్పటికి వాటిని కూడా పట్టించుకోకవడం భూకబ్జాదారుల కోసం చట్టాలను చుట్టాలుగా నర్సంపేట రెవిన్యూ అధికారులు మారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా నర్సంపేట రెవిన్యూ అధికారులు పేద ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచనలు విరమించుకోవాలని లేకపోతే భవిష్యతులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మంజుల సాయిలు, అనంతగిరి, రవి, పట్టణ నాయకులు, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**నెక్కొండ, మే 20, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామపంచాయతీ, బాలవికాస సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రమును గ్రామ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి ప్రారంభించారు. ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో త్రాగునీటి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా శ్రేయస్కారమన్నారు. అదీగాక నిత్యం బ్యాంక్‌కు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఇతర



గ్రామాల నుంచి వచ్చే వారికి కూడా త్రాగునీరు ఇబ్బంది కాకుండా ఈ యొక్క చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఎండ నుండి అలసి పోయి వచ్చిన వారి దప్పిక తీర్చడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఎంపిటిసిలు ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, బాలవికాస సంస్థ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డ్ మెంబర్లు చీకటి యాకలక్ష్మి ఉపేందర్, పసునూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో మరచిపోయిన ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడికి అందజేత



**నర్సంపేట, మే 20, ప్రభాతవార్త**

ఆర్టీసి బస్సులో ప్రయాణీకుడు మరచిపోయిన సుమారు 70వేల రూపాయల ల్యాప్‌టాప్‌ను అట్టి ప్రయాణికుడికి నిజాయితీతో అందజేసి స్ఫూర్తిగా నిలిచాడు. నర్సంపేట డిపోకి చెందిన డ్రైవర్ వల్లమల్ల సుందరం. టీఎస్03జడ్0479 నెంబర్ గల సుపర్ లగ్జరీ బస్సుతో డ్రైవర్ సుందరం శనివారం ఉదయం నర్సంపేట బస్టాండ్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డుకు బయలులేదేరాడు. రింగ్ రోడ్డుకు పోగానే అందరు ప్రయాణికులు దిగిపోయారు. తిరిగి డ్రైవర్ సుందరం హనుమకొండకు బయలుదేరాడు. మార్గ మధ్యలో మీ బస్సులో నా ల్యాప్‌టాప్ మరిచిపోయానని చెన్నారావుపేట మండలం ముగ్ధుంపపురం గ్రామానికి చెందిన మహేందర్ ఫోన్ చేయగా డ్రైవర్ బస్సులో వెతకగా ల్యాప్ టాప్ దొరికింది. హనుమకొండ నుండి తిరిగి మళ్లీ ఉప్పల్‌కు వచ్చే క్రమంలో ల్యాప్‌టాప్‌ను మహేందర్ అనే వ్యక్తికి కంట్రోలర్ సహాయంతో సుందరం అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.

## తరుగుతీసి మోసం చేస్తే చర్యలు తప్పవు




**చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త**

వరి ధాన్యంలో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మహేందర్ అన్నారు. పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారందరిని అప్రమత్తం చేస్తూ రైతులకు అండగా నిలిచేందుకు తమవంతుగా వారు ముందుకు వచ్చారు. సంబందించిన ఫ్లెక్సీలు, పోస్టర్లను శనివారం సాయంత్రం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకూడదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



**నర్సంపేట, మే 20, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు, కొనుగోలు ఏజెన్సీలు, ట్రాన్స్‌పోర్టు ఎజెన్సీలు, రైస్‌మిల్లర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని 24గంటల ఉచిత కరెంట్, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించడంతో పంట సాగుతో పాటు దిగుబడి కూడా పెరిగింది ప్రబుత్వం చిత్తశుద్దితో ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని రైతులందరూ సహకరించి ఈ సంవత్సరం యాసంగిలో లక్షా 21వేల ఎకరాలలో పంట సాగు చేయబడిందన్నారు. పీఎసిఎస్, ఓడీసీఎంఎస్, ఐకేపీ, ఎఫ్‌పీవోల ద్వారా దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పాకాల, రంగయ్యచెరువు, మదన్నపేట చెరువులలో గోదావరి జలాలతో నింపడం వలన ఈ సంవత్సరం అధికంగా వరి సాగు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 92 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ పోర్టు ఏజెన్సీలు, లారీల సంఖ్య, ఇతర వాహనాల సంఖ్యను పెంచాలన్నారు. రైస్‌మిల్లర్ల యాజమాన్యం హమాలీల సంఖ్యను పంఎచి ఆలస్యం కాకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు టోకెన్ల జారీ ప్రక్రియ ఆలస్యం కాకుండా చూసుకోవాలన్నారు. కొనుగోలు ఏజెన్సీలు, కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్, ఓడీసీఎంఎస్ చైర్మన్, ఎంపిపిలు, డీసీవో, డీఎం సివిల్ సప్లైస్, డీఎస్‌వో, జేడీ అగ్రికల్చర్, పీడీ ఐకేపి, డీఏవో, డీఎం, మార్కెట్ రూస్ మిల్లర్స్, ఏసీపీ, పిఏసిఎస్ చైర్మన్లు, ఏపీఎంలు, ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన మట్ట లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిటిసి మమత మోహన్, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, శంకేషి కమలాకర్, ఇట్టబోయిన స్వామి తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** మండలం కేంద్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి డేగల శంకరయ్య శనివారం ఎన్‌టీఆర్ కాలనీ సమీప వీధుల్లో పిచ్చిమొక్కల తొలగింపు చేపట్టినట్లు అదేవిధంగా పంచాయతీ వ్యాప్తంగా మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మానుష్యంగా పాటుపడిన ప్రదేశాలను గుర్తించి ప్రజలకు అనుకూలంగా మార్చనున్నట్లు తెలిపారు. ఈ నెల 22 వరకు కొనసాగి ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు సలహాలు, సూచనలు శ్రమధానంతో విజయవంతంగా ముగించాలని సూచించారు.

## అకాల వర్షంతో అపార నష్టం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** అకాల వర్షంతో అపార నష్టం మండల వ్యాప్తంగా జరిగింది. మండలంలోని పసర మెద్దులగూడెం గోవిందరావుపేట చల్వాయి, గ్రామాలలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడటంతో, వర్షానికి పసర గ్రామంలోని పోలీస్ స్టేషన్ వీధిలో ఒక ఇంటిపై భారీ గాలులకు వేపచెట్టు విరిగి పడడంతో ఇల్లు ధ్వంసం అయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మొద్దులగూడెం, పాపాయిపల్లి గ్రామాలో భారీ ఈదురు గాలులకు ఇండ్లపై రేకులు కొట్టుకపోయాయి. ముద్దలగూడెంలోని రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపడడంతో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. పంట పొలాలు చేతికొచ్చే సమయంలో ఈదురు గాలులతో వర్షాలు పడడంతో చేతికి వచ్చిన పంట పొలాలు నేలకు వరగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోసికుప్ప పోసినవరి ధాన్యం వర్షానికి తడవడం, ఏప్రిల్ నెలలో వడగండ్ల వానల వల్ల ఒడ్లు రాలిపోయి పొలాలు నెలకొరిగిన కనీసం లాభం రాకపోయినాపెట్టిన పెట్టుబడి వస్తుందన్న ఆశ సైతం ఈ వర్షాలతో ఆవిరి అయిపోయిందని, ఈ అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముళ్ల చెట్లతో నిండిన క్రీడాప్రాంగణం

**-పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి నిదర్శనం**






**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క విద్యార్థుల యువకుల మానసిక ఉల్లాసం కొరకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుంటే కన్నాయిగూడెం మండలంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల క్రీడా ప్రాంగణం పూర్తిగా ముండ్ల చెట్లతో నిండి ఉంది. దీనికి సంబందిత పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు పనితనానికి కారణమని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. క్రీడా ప్రాంగణంను ప్రజలు, ప్రజల శారీరక మానసిక ఉల్లాసం కొరకు లక్షల ఖర్చు చేసి ఏర్పాటు చేస్తే క్షేత్రస్థాయిలో మాత్రం పంచాయతీ కార్యదర్శి మండల స్థాయి అధికారుల పనితీరును ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ క్రీడా ప్రాంగణంను చదును చేయడం కొరకు సుమారు రూ. 1.5లక్షల నుండి రూ. 2లక్షల వరకు ఖర్చు చేసి గ్రావెల్ పోసి చదును చేసినట్లు సమాచారం. అలాగే రూ. 6 లక్షల పైన సామాగ్రి ఖర్చు చేశారు. మొత్తం సుమారుగా రూ. 8లక్షల పైన ఖర్చుతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ప్రాంగణం మొత్తం ముళ్ళ చెట్లతో నిండిపోయే వరకు చూడడం పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్యదర్శి పనితనానికి నిలువెత్తు నిదర్శనంగా ఉంది. ఇది ఇలా ఉంటే గ్రామపంచాయతీ పరిధిలో పనులు ఎలా ఉన్నాయో చూడాలని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఆదివాసీలను వేటాడి చంపడం అప్రజస్వామిక

**- హక్కుల కోసం ప్రశ్నిస్తే అణిచివేస్తారా**

**- పౌర హక్కుల సంఘం నాయకులు**




**పెద్దపల్లి, ప్రభాతవార్త.** ప్రజాస్వామ్య దేశంలో తమ హక్కుల కోసం పోరాడే ఆదివాసీలను వేటాడి చంపడం అప్రజాస్వామికమని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పౌర హక్కుల సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్. నారాయణ రావు, చిలుక శంకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీ గ్రామాలపై కేంద్ర, రాష్ట్ర బలగాల యుద్ధ హెలికాప్టర్లతో బాంబు దాడులు చేయించడం అన్యాయమని, ప్రజల ప్రాథమిక హక్కు ఆదివాసులు జీవించే హక్కులను కేంద్రంలోని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. సహజ సంపదను కొల్లగొట్టే పెట్టుబడిదారులు, సంపన్నులకు అక్కడి ప్రభుత్వాలు కొమ్ము కాస్తూ ఆదివాసీలపై యుద్ధం ప్రకటించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ సమాధాన్, ప్రహార్‌లపై వెంటనే దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా సంక్రమించిన ఆదివాసుల హక్కులను అక్కడి ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి పౌర హక్కుల సంఘం బహిరంగ సభను అనుమతుల పేరుతో పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. సమావేశంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, టిపిఎఫ్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సభ్యులు గాండ్ల మల్లేశం, పౌర హక్కుల సంఘం నాయకులు పుల్ల సుచరిత, నార వినోద్, బొడ్డుపల్లి రవి, పోగుల రాజేశం, ఈసీ మెంబర్లు లక్ష్మణ్, రాజన్న, మొటపలుకుల వెంకట్, మహేష్, రెడ్డి రాజుల సంపత్, బండారి రాజలింగు తదితరులున్నారు.

## 1 లక్ష 50 వేల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ 16వ వార్డుకి చెందిన తుమ్మనపెల్లి రమేష్ కాలు ఇన్ఫెక్షన్‌తో భాద పడుతూ ఉండగా స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్ ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 50 వేల రూపాయల ఎల్వోసిని రమేష్‌కు శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. గతంలో సైతం 1 లక్ష 50 వేల ఎల్వోసి అందజేసి మొత్తంగా 3 లక్షల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్, జుంబర్తి రాజ్‌కుమార్, కూతురు శేఖర్, శ్రీరామ్ బిక్షపతి, ఏనుగుల రాజు, చందా పృథ్వి, వంశీబాబు, గంగాధర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్‌లో అర్షకోట రాజగోపాల్‌రావు తండ్రి చంద్రశేఖర్‌రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన అడ్వకేట్ చిలువేరి చంద్రప్రకాష్ భార్య విజయ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు అడువాల జ్యోతి లక్ష్మణ్, క్యాదాసు నవీన్, తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే శంకరన్న జన్మదిన వేడుకలు





**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ శనివారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ జన్మదినం సందర్భంగా పులబోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా ఆలయాలను సందర్శించి ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మితో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. స్థానిక ఐఎంఏ హాలులో రక్తధాన శిభిరాన్ని నిర్వహించారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్‌చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యేకు కేక్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ముస్లిం మతపెద్దలు ప్రార్ధనలు చేశారు. క్రిస్టియన్ బిషప్‌లు ప్రార్ధనలు చేసి నిండునూరెళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఇటీవల విడుదలైన పదోవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాదించిన విద్యార్ధినివిద్యార్థులకు బహుమతులు అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మున్సిపాలిటీ సిబ్బందికి గిఫ్ట్‌పాక్ అందజేశారు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌డి ఆదిల్‌పాషా, ములగుండ్ల వెంకన్న, గుగులోతు కిషన్, చిట్యాల జనార్ధన్, గుండా రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రం మహిళలకు అండ

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

బాధిత మహిళలకు, బాలికలకు భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. భరోసా కేంద్రాన్ని స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం కేక్ కట్‌చేసి సిబ్బందికి అభినందనలు తెలిపారు. మహిళల, బాలల రక్షణకు సత్వర సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. భరోసా సెంటర్‌ను ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ కేసులలో అందించిన సహాయ సహకారాలు, విచారణ చేసిన కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, అత్యాచారం కేసులు జరుగగానే సంబందిత బాధితులను నేరుగా భరోసా కేంద్రానికి తీసుకరాగానే చట్టప్రకారం వారికి కావాల్సిన సూచనలు, సలహాలు తక్షణమే అందించాలని సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు డయల్ 100 లేదా భరోసా సెంటర్ ఎస్సై నెంబర్ 8712656936, ఆఫిస్‌నెంబర్ 7382260111 నెంబర్లకు పొన్‌చేసి సహకారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు, సిఐ రవికుమార్, సతీష్, ఎస్సై దీపిక, భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

## పాల్గొన్న ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వేసవికాలంలో ఎండ తాపానికి బాటసారులకు యాచకులకు స్థానికులకు దాహం తీర్చే సేవా దృక్పథంతో ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో వరంగల్ మహానగరం 28వ డివిజన్లోని మేదర వీధిలో శనివారం సుమారు 900 మందికి మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ విచ్చేసి మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి తాపానికి చల్లటి మజ్జిగను అందిస్తున్న ఆర్యవైశ్యులకు మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరుపేదలకు అన్నదానాలు బట్టల పంపిణి, ఉచిత కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఓలం సదాశివుడు, నాగేంద్రబాబు, పాలమురళి, ఎర్ర ప్రకాశం, శంకర్‌గోపాల్, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చీ



# పంచాయతీ కార్యదర్శిపై విచారణ



**దంతాలపల్లి, మే 20, ప్రభాతవార్త**

మండలపరిధిలోని గున్నెపల్లి గ్రామంలో మృతిచెందిన పెన్షన్‌దారుల పెన్షన్‌ను జూనియర్ కార్యదర్శి డ్రా చేసినట్లు ప్రజావాణిలో పిర్యాదు చేయగా పిర్యాదు నేపథ్యంలో శనివారం ఎంపివో విచారణ చేపట్టారు. కాగా గ్రామంలో 300మందికి పైగా పెన్షన్‌లు రాగా ఇందులో 30మంది లబ్ధిదారులు మృతిచెందగా వారి పెన్షన్‌ను గత రెండు సంవత్సరాల నుండి కార్యదర్శి డ్రా చేసినట్లు గ్రామానికి చెందిన రాంరెడ్డి, పొన్నాల వెంకన్నలు ఎంపిడివోకు పిర్యాదు చేశారు. వారి పిర్యాదు మేరకు చేసిన విచారణ నివేదికను డిపివోకి సమర్పిస్తామని ఎంపివో అప్సర్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటనారాయణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతో వ్యాధులు దూరం

## జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ



**చిట్యాల, మే 20, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణతో వ్యాధులను నివారించవచ్చని మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఒడితల గ్రామంలో సర్పంచ్ సాంభలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మానవ మనుగడ మొక్కలపై ఆధారపడి ఉంటుందని, మొక్కలను విరివిగా నాటి పరిరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఏపిఓ హీలం, పంచాయతీ కార్యదర్శి, టిఏ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌డి ఆదిల్‌పాషా

**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు వీరాభిమాని అయిన మైనార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్‌డి ఆదిల్‌పాషా మాసీదు ఎదురుగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి తన అభిమానాన్ని చాటుకున్నాడు. అనంతరం సీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిల్‌పాషా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పుట్టిన రోజు సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇలాగే ప్రజలకు సేవచేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. రాజకీయ రంగంలో మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రజల మనిషి అని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా నిలిచారన్నారు. ఆపదలో ఉన్న అంటే నేనున్నా అంటూ ఎమ్మెల్యే శంకరన్న వారి సమస్యలను తన సమస్యగా తీసుకొని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నాడని కొనియాడారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దిన ఘనత శంకరన్నకే దక్కుతుందన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, సెంట్రల్ లైటింగ్, నర్సింగ్ కళాశాలలను తీసుకరావడంలో ముఖ్య భూమిక పోషించాడన్నారు. దేశ రక్షణ కొరకు సైనికులు ఎలా ఉన్నారో అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల రక్షణ కొరకు ఎమ్మెల్యే సైనికునిగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ వచ్చే పుట్టినరోజు వేడుకకు ఎమ్మెల్యేగా గెలిపించుకొని కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్‌పాషా, సేవాలాల్ అధ్యక్షుడు వెంకన్న, సలీం, ఎస్‌డి వసీం, హరికిషన్, పాషా పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక

**తొర్రూరు రూరల్, మే20, ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో తొర్రూరు లయన్స్‌క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షునిగా కందగట్ల సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రేవూరి శ్రీధర్, కోశాధికారిగా పద్మం యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్న లయన్స్‌క్లబ్‌లో భాగస్వాములు అయినందున సంతోషకరంగా ఉందన్నారు. తద్వారా ప్రజలకు మరింత సేవ చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన పిఎస్టి, బోర్డు సభ్యులకు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరుశురాములు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పొకల చందర్, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ఆర్.వెంకన్న, వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, తరుణి, వాజినపల్లి దీప, శైలజ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్లాట్ల కేటాయింపు

### వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

### అజాంజాహి మిల్లు రిటైర్డ్ ఉద్యోగులకు ప్లాట్ల కేటాయింపు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: అజాంజహి మిల్లు రిటైర్డ్ ఉద్యోగులకు పారదృకంగా ప్లాట్ల కేటాయింపు చేస్తున్నట్లు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శనివారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో అజాంజాహీ మిల్స్ రిటైర్డ్ కార్మికుల (ఎంవీఆర్ఎస్ 2002) కు డ్రా పద్దతి ద్వారా పూర్తి పారదర్శకంగా మడిపల్లి లో ప్లాట్లను కేటాయింపు జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అజామ్ జాహిమిల్స్ రిటైర్డ్ కార్మికుల కు ఎంవీఆర్ఎస్ 2002 స్కీమ్ కింద సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం 200 చదరపు గజాల స్థలం (ప్లాట్స్) కేటాయించాలని సూచించిన నేపథ్యంలో నేషనల్ టెక్స్టైల్ డిపార్ట్మెంట్ నుండి అజామ్‌జాహిమిల్స్ రిటైర్డ్ కార్మికుల నిర్ధారణ జరిపించి, అనుమతి పొందడం, అలాగే ఉద్యోగుల మాతృ సంస్థ నుండి అనుమతులు తీసుకొని ఆధార్ తదితర సంబంధ డాక్యుమెంట్లతో బయోమెట్రిక్ విధానంలో సదరు రిటైర్డ్ ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. మొత్తం 318 మందికి ప్లాట్ల కేటాయింపు జరపాల్సి ఉండగా 305 మంది డాక్యుమెంట్లతో హాజరుకాగా, అందులో ప్రత్యక్షంగా నేడు హాజరైన 179 సిబ్బందికి ప్లాట్లను కేటాయించడం జరిగిందని, మరణించిన సిబ్బంది ప్లాట్స్ అలాట్మెంట్ లాటరీ ప్రాసెస్ చేసి ప్లాట్ల నంబర్లు కేటాయించడం చేయడం జరిగిందని, సంబంధిత వారసత్వ ధృవపత్రాలు సమర్పిస్తే, వాటిని నిర్ధారించిన తర్వాత వారికి ప్లాట్ అలాట్మెంట్ లెటర్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూడా పివో అజిత్‌రెడ్డి, సెక్రటరీ డా.మురళీధర్, ఈఈ భీమ్‌రావు, డీఈ రామ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

# డివిజన్ల వారిగా ఘనంగా ఆత్మీయ సమ్మేళనాలు

### బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు పెద్ద పీట

### సంక్షేమ పథకాలకు చిరునామా సీఎం కేసీఆర్

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

### తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, ఆర్ అండ్ బి చైర్మన్

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 13, 20, 21, 26 డివిజన్ల కార్పొరేటర్లు సురేష్ జోషి, గుండేటి నరేందర్, ఫుర్ఖాన్, బాలిన సురేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఆర్ అండ్ బి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానా బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు గొప్ప సంక్షేమ పథకాలతో సుభిక్ష పాలన ప్రజలకు అందిస్తుందని కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం బలగంగా ఉన్నారని ఆనీటి ఉద్యమం నుండి ఈనాటి వరకు కార్యకర్తలు పట్టుదలతో పని చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పేదలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి వివరంగా బాద్యత కార్యకర్తలదేనని డివజన్లలో ఇప్పటికే పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరిగాయని మిగతావి త్వరలో పూర్తి చేస్తామని మేము చేస్తున్న ప్రగతి మీ కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. నాటి ఉద్యమం నుండి నేటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానా మనమందరం పనిచేస్తున్నామని ప్రతి కార్యకర్త ఒక సైడికుడిలా పని చేయాలని కార్యకర్తలందరికి పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని ప్రభుత్వ పథకాలైన దళిత బంధు గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూమ్ ఇతర పథకాలలో అర్హులైన నిరుపేద కార్యకర్తలకు మొట్టమొదట ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. లీడర్లు, కార్యకర్తల మధ్య సమన్వయంతో పనిచేసి మన పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మనమందరం సమన్వయంతో పార్టీకి పనిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్ నాయకత్వానా మరింత అభివృద్ధిని సాధించుకోవాలని సాధించచుకున్న ప్రగతిని మనం ప్రజల్లోకి తీసుకొని పోయి వివరించాలని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రబుత్వం అందిస్తున్నదని కార్యకర్తలుగా మనం మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, డివిజన్ల అధ్యక్షులు విజయభారత్, యాకుబ్‌పాషా, అనిల్, ఆర్టీఏ నెంబర్ గోరంట్ల మనోహర్, డిఎస్ టెంపుల్ చైర్మన్ ఎలకంటి సతీష్‌కుమార్, ముఖ్య నాయకులు, కూచన క్రాంతి, రాజేంద్రచారి, కే.రమేష్, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్



ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 20:
నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపు యజమాలను హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ఆదేశాల మేరకు మండలంతోపాటు సూరారం గ్రామంలోని షాపులపై ధాడులు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎసిపి మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ డిఎపి, యూరియా అలాగే పత్తి విత్తనాలు ఇతర విత్తనాలు తేలితే పిడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. అనంతరం మండల కేద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటా విది విధానాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేశ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు భూమలు పంచేవరకు పోరాటం ఆగదు

### ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి వెంకట్



ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 20:
మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి సుందరయ్య నగర్ వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిదిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొని మండలంలో కార్మికుల కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మిగులు భూములను తక్షణమే పేదలకు పంచాలని కూలీ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబాల స్వరూప, జిల్లా కార్యవర్గ సభ్యురాలు లోకిని స్వరూప, గుమ్మడి రాజుల రాములు, దుప్పెట్ల అరుణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవమానం భరించలేక యువకుడు ఆత్మహత్య

భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 20:



మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుని తండ్రి కరంచంద్ పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై తెలపిన వివరాల ప్రకారం ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు సాయి(24) గత మూడు సంవత్స రాల నుండి అదే గ్రామానికి చెందిన అమ్మాయితో ప్రేమను కొనసాగిస్తున్నాడని ఈ మధ్య నాలుగు నెలల నుండి ఆ అమ్మాయి హన్మకొండ జిల్లా జూలై వాడకు చెందిన విష్ణవర్ధన్‌తో ప్రేమ వ్యవహారం నడిపి ఈ నెల 17న తన కొడుకును తన ఇంటికి పిలిపించి విష్ణువర్ధన్ అనె అబ్బాయితో దాడి చేయంచ్చిని ఆ విషయం స్థానిక సభేదారి పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది. ఈ విషయం సామాజిక మాద్యమాల్లో ప్రచారం కావడంతో అవమానం బరించ లేక శుక్రవారం అవమానం భరించలేక అర్ధరాత్రి ఉరి వేసుకుని అత్మ హత్య చేసుకున్నట్లు పిర్యాదులో పేర్కోన్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా

నడికూడ, ప్రభాతవార్త:
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో నూతనంగా 25 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెలే య్ చల్లా ధర్మారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీలు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మెరుగుపడ్డాయని పల్లెలను సుందరీకరణ చేయడం కోసం అనేక పథకాలు, నిదులు విడుదల చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వీ.ఆర్.ఎ లను రెగ్యులరైజ్ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడంతో కృతజ్ఞతగా వీ.ఆర్.ఎ లు ఎమ్మెల్యేను సన్మానించారు.



# భాదిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

నడికూడ, ప్రభాతవార్త:
నడికూడ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గోనెల అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగర్ల వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్ళి అశోక్ కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. ఉద్యమకారుల కుటుంబాలను ఎల్లవేలలా ఆదుకుంటానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకటి నగేష్, వరికెల కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాత అమ్మవారి తిరుగుపండుగ

రఘునాథపల్లి, మే20 ప్రభాతవార్త : శ్రీ విజయ దుర్గామాత అమ్మవారి తిరుగువారం చివరిరోజు సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని దుర్గామాత అమ్మవారి ఆలయం వద్ద ఉదయం నుంచి పూజలు ప్రారంభం కాగా, పురోహితులు సంతోష్‌శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మంటపారాధన, దేవి శాంతి హోమం, పూర్ణాహుతి, పంచామృతం, అలంకరణ, తీర్థ అభిషేకం లాంటి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ దుర్గామాత అమ్మవారి హోమంపూజాది కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్–లావణ్యదంపతులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం నుంచి భక్తులు దుర్గామాత అమ్మవారికి వారివెంట బిందెలతో తీసుకొచ్చిన పసుపు నీళ్లను అమ్మవారికి జలాభిషేకం చేయడం జరిగింది. పూజలు పూర్తయిన అనంతరం భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు. దుర్గామాత అమ్మవారికృప కటాక్షాలు గ్రామ ప్రజలపై మెండుగా ఉండాలని భక్తులు వేడుకున్నారు. పదిహేను రోజులపాటు జరిగిన శ్రీ విజయ దుర్గామాత రేణుక ఎల్లమ్మ ముత్యాలమ్మ, పోచమ్మ మైసమ్మ పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పోకల శివకుమార్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు,



స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీసుల చేత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహించి అందరు సమన్వయంతో ఈ పండుగలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరెల్లి పెద్ద ఉపేందర్, పోరెడ్డి రాఘవరెడ్డి, మర్కాల వెంకటరెడ్డి, చింతకింది శ్రీహరి, శత్రాసి రాములు, వెంకటయ్య, దుబ్బాకయాదగిరి, షాంశెట్టి శ్రీనివాస్, గౌరిశంకర్, సోమేశ్వర్, రంగరాజు, పురోహితులు, పుల్లయ్య, పిండిపోలు శ్రీనివాస్, మొగిలి అంజనేయులు, పర్శరాములు, భక్తులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ బిల్లులు వెంటనే చెల్లించాలి



జఫర్‌గఢ్, మే20 ప్రభాతవార్త : ఉపాధిహామీ పని చేసిన కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని సీపీఐ మండల జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ ఉపాధిపనులు చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్లి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని ఆయన అన్నారు. సంవత్సరాలు గడిచినా కూలీలకు డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈసంవత్సరం ఆరువారాలైనా కూలీలకు బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేయడం సరికాదని ఆయన అన్నారు. పనిచేసిన 15రోజుల్లో డబ్బులు వారి వారి అకౌంట్‌లో వేయాలని చట్టం చెబుతున్నా అధికారులు విస్మరిస్తున్నారని అన్నారు. బీజేపీ పాలనలో యావత్తు ప్రజానీకానికి నష్టమే జరుగుతుంది తప్ప ఉపయోగం శూన్యం అన్నారు. రోజువారి కూలీ 600రూపాయలు కొలతలు లేకుండా ఇవ్వాలని అంటే సోయిలేకుండా వ్యవహరిస్తుందని, సంవత్సరానికి 250రోజులు పని కల్పించి పనిప్రదేశంలో ఎండలు విపరీతంగా పెరిగినందున మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు జాఫర్, కుల్లా సారంగం, దేవరాయ వెంకన్న, శ్రీదేవి, నాగరాజు, వెంకటయ్య, కొమురయ్య, గట్టయ్య, దేవరాయ స్వరూప, రమ్య, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం తరుగు తీయాలి

**- అధనంగా తరుగుతీస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**- సీపీ ఏవీ.రంగనాథ్**



స్టేషన్‌ఘన్‌పూర్, మే20 ప్రభాతవార్త : డివిజన్ కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు సమయంలో తీస్తున్న తరుగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వ నిబంధనలకు లోబడి తరుగు తీయాలని నిర్వాహకులకు సూచించారు. అంతకంటే ఎక్కువ మొత్తంలో తరుగును తీస్తే తక్షణమే స్థానిక పోలీస్ అధికారులతో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచ్ ఏసీపీలకు సమాచారం అందించాలని సీపీ రైతులకు చెప్పారు. ఈ తనిఖీలో స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఏసీపీ రఘుచందర్, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, తిరుమల్, స్థానిక సీఐ అల్లెరాఘవేందర్, ఆర్ఐ రవీందర్, ఏపీఎం కవిత రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం సభ్యులు



స్టేషన్‌ఘన్‌పూర్, మే20 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ సరోవర్ పథకంలో భాగంగా రెండోరోజు కేంద్ర బృందం జనగామ జిల్లాలో పర్యటించింది. ఇందులో భాగంగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోడల్ అధికారి మాణిక్ రాజ్ స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ, తాటికొండ, జిట్టేగూడెం, గండిరామారం గ్రామాల్లో అమలవుతున్న కార్యక్రమాలను శనివారం పరిశీలించారు. ఈ మేరకు గండిరామారం రిజర్వాయర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి అభియాన్ ద్వారా నీటి వనరుల సేకరణ, వాటర్ మేనేజ్మెంట్ సిస్టమ్, వాటర్ సంబంధిత పంటలు దాని ద్వారా ఉపయోగపడే అంశాలను ప్రజలకు చేరవేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తద్వారా రైతుల వ్యవసాయం కోసం పశువుల అవసరాలకు భూగర్భ జలాలు అందుతాయని తెలిపారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రవేశపెట్టిన పథకాల అమలులో ప్రజలకు సంతృప్తి కరంగా సేవలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.రామిరెడ్డి ఎస్ఈ సుధీర్, పాల్గొన్నారు.

## జనగామ వార్త



## బీఆర్ఎస్‌లో వాట్సప్‌గ్రూప్ లొల్లి..!

**-చిల్లర రాజకీయాలు చేయవద్దన్న జడ్పీటీసీలు**



జనగామ, మే20 ప్రభాతవార్త : బీఆర్ఎస్‌పార్టీలో ఓ వాట్సప్ గ్రూప్ వివాదాలకు దారితీసింది. ఇటీవల జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ రావడంలేదని స్థానిక ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి జనగామ టికెట్ వస్తుందని పలువురు చెబుతుండగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేరున ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి అందులోని బీఆర్ఎస్ నేతలను పలువురు అభిమానులు ఆగ్రూపులో యాడ్ చేస్తున్నారు. దీంతో జనగామ జిల్లా తరిగొప్పుల మండలం బీఆర్ఎస్ నాయకుడు జొన్నగోని సుదర్శన్‌గౌడ్‌ను కొందరు తన అనుమతి లేకుండా పోచంపల్లి యువసేన అనే వాట్సప్ గ్రూపులో యాడ్‌చేసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి దూరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సుదర్శన్‌గౌడ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి సైతం వినయులమని, కుట్రలు కుతంత్రాలతో బీఆర్ఎస్ పార్టీపై ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కేసీఆర్ కేటీఆర్‌పై చేస్తున్నారని జనగామ జిల్లాకేంద్రంలోని జడ్పీటీసీ కార్యాలయం ముందు వాపోయారు. అనంతరం ఈ ఘటనపై స్పందించిన లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, రఘునాథపల్లి జడ్పీటీసీ బొల్లం అజయ్ మాట్లాడుతూ వాట్సప్‌గ్రూప్‌లో యాడ్‌చేస్తే ఇష్టం లేకపోతే వెంటనే లెఫ్ట్ కావాలని కానీ జడ్పీ కార్యాలయం ముందు చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని వారు సూచించారు.

## ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎమ్మెల్యే రాజయ్యతోనే నేడు నా జన్మదిన వేడుకలు



జనగామ, మే20 ప్రభాతవార్త : ఉమ్మడి వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య సహాయంతోనే నేడు నా పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్నానని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. తనకు ఆరోగ్య బాగా లేని సమయంలో గుండె స్టంట్స్ వేయాలని వైద్యులు తెలుపగా లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఘటనను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి తెలుపగా వెంటనే స్పందించి కేవలం రెండు గంటల్లోనే పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తనకు మూడు లక్షల ఎల్ఓసీని అందించి తన ప్రాణాలు కాపాడారని, ఎమ్మెల్యే రాజయ్యసైతం తనకు దగ్గరుండి సొంత ఖర్చులు పెట్టుకుని మరి ఆస్పత్రిలో చేర్పించారని, ఆ రోజు వారి సహాయం లేకపోతే నేడు తన పుట్టినరోజు వేడుకలు ఉండేవి కావన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్యకు జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు పునర్జన్మ కల్పించినందుకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1500మంది నిరుపేదలకు ఉచితంగా బట్టలు అందించడం జరుగుతుందని తెలియచేశారు. అనంతరం జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తన కార్యాలయంలో మారపాక రవి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, జిల్లా అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, మే20 ప్రభాతవార్త :**

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఐదవ వార్డు సభ్యురాలు మఱ్రి తిరుమల రాజు ఇంటి ఆవరణలో నిర్మాణం పూర్తిచేసిన ఇంకుడు గుంతలను గ్రామ ప్రత్యేకాధికారి రత్నాకర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ కింద ఈనెల 23వరకు వారం రోజుల పాటు ప్రతీ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి గ్రామంలోని ప్రతీ ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా మనం వాడుకున్న నీటిని వృధాగా పోనియకుండా ఉండడానికి ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకోవాలన్నారు. తద్వారా భూగర్భ జలాలుపెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, వాటర్ మెన్ శ్రీనివాస్, శ్రీకాంత్, కారోబార్ కొడెపాక గొడిశాల రాజు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడాకారుల ఎంపిక



**పాలకుర్తి మే20 ప్రభాతవార్త :**

రాష్ట్రస్థాయికి రగ్బీ క్రీడాకారులు 14మంది ఎంపికయ్యారని సంఘం అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు దొంతమల్ల గణేష్ తెలిపారు. జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా రగ్బీ జూనియర్, సీనియర్ బాలబాలికల ఎంపిక పోటీల్లో దాదాపుగా 40మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయడం జరిగిందని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22నుంచి 24వరకు మేడ్చల్‌లోజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసరపంచ్ పి.పార్వతి, రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, సొసైటీ వైస్‌చైర్మన్ వేణు, అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బాలబోయిన సందీప్, ఉపాధ్యక్షుడు జోడు సంతోష్, బాలబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు అధైర్యపడవద్దు అండగా ఉంటా



**పాలకుర్తి, మే20 ప్రభాతవార్త :**

మొక్కజొన్న రైతులు అధైర్య పడవద్దని వారికి అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తున్న మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి జనగామ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మక్కల కొనుగోలు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ధాన్యం కొనుగోలు మాదిరిగానే మొక్కల కొనుగోలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకల్యాణం



**చిల్పూర్, మే20 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలోని వెంకన్నస్వామి సన్నిధిలో శనివారం శ్రీబుగులు వేంకటేశ్వ స్వామి వార కళ్యాణంను అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణంకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, రఘునాథపల్లి సీఐ ఆర్.సంతోష్‌కుమార్, చిల్పూర్ ఎస్‌ఐ బి.వినయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాతలు హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వాస్తవ్యులు ముకేందర్‌రెడ్డి రమాదేవి నిర్వహించారు.

## రైతు సేవలో పోలీసులు

**ఖానాపురం, మే 20, ప్రభాతవార్త**



ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట ఆరబోసి ఉండగా శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో రైతులందరు అతలాకుతలమై దాన్యం రాశుల మీద పట్టాలు కప్పుతుంటే ఆ ఈదురు గాలుల వేగానికి పట్టాలు ఎగిరిపోతుండటంతో గమనించిన ఎస్‌ఐ పిట్టల తిరుపతి సిబ్బందితో సహా వచ్చి రైతులకు ధాన్యం కుప్పలమీద పట్టాలను కప్పి సాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మేము కూడా రైతు కుటుంబం నుండి వచ్చిన వాళ్లమే అని రైతుల కష్టాలు మాకు తెలుసని అన్నారు. ప్రభుత్వం వాతావరణం ముందస్తు హెచ్చరికలు చేస్తున్నందున రైతులు కూడా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

తరుగు తీస్తే చర్యలు తప్పవు..రైతులు ధాన్యం అమ్మడానికి వెళుతున్న సమయంలో రైస్‌మిల్లుల వద్ద తరుగు క్రింద ఏమైనా ధాన్యాన్ని కటింగ్ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో తరుగు తీస్తే సమాచారం ఇవ్వాలనే ఫ్లెక్సీలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## జనగామలోని రైస్‌మిల్లు తనిఖీ చేసిన సీపీ



**జనగామ, మే20 ప్రభాతవార్త :**

జనగామ బచ్చన్నపేట మార్గంలోని ధాన్యం దేవి రైస్‌మిల్లును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ అధికారులతో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు మిల్లు వచ్చిన ధాన్యం వివరాలు, వచ్చిన ధాన్యంలో తరుగు వివరాలతో పాటు ధాన్యం తూకం నిర్వహిస్తున్న తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్‌రెడ్డి, తిరుమల్ పాల్గొన్నారు.

## పట్టణంలో రైస్‌మిల్లును తనిఖీచేసిన కలెక్టర్



**జనగామ టౌన్, మే20 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలో శనివారం వీరభద్రరైస్‌మిల్లును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ఏడాది 2021-22సంవత్సరానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ రైస్ (32) ఏసీకె బియ్యాన్ని మూడురోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లారీలను ఓపీఎంఎస్, ఆన్‌లైన్ ఎంటర్‌చేసి వెంటనే ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని సూచించారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యరాణి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

## సోమన్నను దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి

**పాలకుర్తి, మే20 ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి కె.ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారిని స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి.లక్ష్మీప్రసన్న, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పీఎల్‌వి కన్నయ్య, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓసీపీ 03 కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జీ ఏబూసి ఆగయ్య కోరారు. శనివారం గని మేనేజర్ భానుప్రసాద్‌కు టీబీజీకేఎస్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ ఓసీపీలలో మజ్దూర్, ఎలక్ట్రీషన్, డ్రైవర్‌లను పెంచాలని, ఫ్లేడేలను పెంచాలని, సర్వే సిబ్బందికి, ట్రేడ్స్‌మెన్‌లకు, జనరల్ మజ్దూర్‌లకు రెస్ట్‌రూంలను ఏర్పాటు చేయాలని కోరారు. ఓసీపీ 03లో సింగరేణి కార్మికుల ద్వారానే బొగ్గు ఉత్పత్తి పనులు చేపట్టాలని, గనిలో కార్మికుల సంఖ్యలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, బాగోతుల కుమారస్వామి, ఎం సుదర్శన్, ఆర్ శంకర్, మురళీకృష్ణ, రాంచందర్, చేరాలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి రూ. 30 కోట్లు మంజూరు

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 30 కోట్లను విడుదల చేసినట్లు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటన సందర్భంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌ను మున్సిపాలిటి అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు విడుదల చేయాలని కోరటం జరిగిందన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి కేటిఆర్ రూ. 30 కోట్లు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని వెల్లడించారు.

## శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలి

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*

శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని 22వ వార్డు కౌన్సిలర్ ముంజాల రవీందర్‌గౌడ్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో సీఎం కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డులో శనివారం శానిటేషన్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 19 నుండి 27 వరకు ప్రత్యేక కార్యక్రమంను చేపట్టి పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల నివారణకు చర్యలు, సైడు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయటం, రోడ్లపై గల చెత్తచెదారంను తొలగించటం వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర కుమారస్వామి, కటుకోజ్వల రాజు, సోదరి బాలాజి, ఎస్‌కే పాష తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆద్వర్యంలో లైఫ్ అవగాహన కార్యక్రమం

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లైఫ్ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రతిజ్ఞ నిర్వహించిన అనంతరం జీఎం బళ్లారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు జీవన విధానంను మార్చుకోవాలని కోరారు. పెరుగుతున్న కాలుష్యంను తగ్గించాలని, ఇందు కోసం తమ అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటకు వచ్చేప్పుడు విద్యుత్ దీపాలను ఆపాలని, ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ దగ్గర గ్రీన్ లైట్ వెలిగే వరకు వాహనాల ఇంజన్ ఆపాలని, ఇంట్లోనే కంపోస్ట్ ఎరువును తయారు చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు బండి వెంకటయ్య, కవీంద్ర, ఎన్‌విరావు, బిక్షమయ్య, రాంభరోస్ మొహతో, కృష్ణప్రసాద్, అచ్యుత రామయ్య, సిహెచ్ వెంకట్రావు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## బీజేపీ ఎంపి భూషన్‌ని అరెస్ట్ చేయాలి

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*



బీజేపీ ఎంపి భూషన్ శరణం సింగ్‌పై చర్యలు తీసుకోవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో శనివారం 1000 మంది సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ మాట్లాడుతూ మహిళా రెజ్లర్‌లపై లైంగిక వేదింపులకు గురి చేసిన బీజేపీ ఎంపిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అతనిని ఎంపి పదవి నుండి భర్తరఫ్ చేయాలని కోరారు. నెల రోజుల నుండి మహిళా రెజ్లర్‌లు క్రీడాకారులు డిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా పోరాటం చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అన్నారు. మహిళా రెజ్లర్‌లకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల వనిత, పొనగంటి లావణ్య, పెద్దమాముల సంధ్య, పల్లెర్ల రజిత, షాజియా పాల్గొన్నారు.

## షీటీమ్స్‌తో నిరంతర నిఘా

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*

జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, విద్యార్థులకు, బాలికలకు భరోసా కల్పిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్స్ వాల్ పోస్టర్‌ను అదనపు ఎస్పీతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ షీటీమ్స్ మహిళల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందని, ఇప్పటి వరకు 200 పైగా అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో 20 కేసులు నమోదు కాగా 20 మందికి పైగా ఈవ్ టీజర్‌లకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు గురైనా 8712658162 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ శ్రీనివాస్, షీటీం ఇన్స్‌పెక్టర్ అజయ్‌కుమార్, ఎస్ఐ శ్రీలత పాల్గొన్నారు.




## ముగిసిన వేజ్‌బోర్డు సమావేశాలు

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*



దేశంలోని బొగ్గు గని కార్మికులకు సంబందించిన 11వ వేజ్‌బోర్డుపై ఎంఒయుపై సంతకాలు జరిగినట్లు బీఎంఎస్ కేంద్ర కమిటీ నాయకులు, జేబీసీసీఐ మెంబర్ పి మాదవ్‌నాయక్ తెలిపారు. జేబీసీసీఐ వేతన కమిటీ సమావేశం రెండవ రోజు కలకత్తాలోని కోల్ భవన్‌లో సమావేశం జరుగగా అలవెన్స్‌లపై జరిగిన లిఖిత పూర్వకంగా అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ చర్చలో కోలిండియా డైరెక్టర్, ఇతర సంస్థల అధికారులు, సింగరేణి డైరెక్టర్ పా బలరాం, జీఎం కుమార్‌రెడ్డి హాజరు కాగా బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల 19న జరిగిన సమావేశంలో అలవెన్స్‌ల మీద చర్చించి అంగీకారం వచ్చిన అంశాలపై ఎంఒయు చేపట్టాలని కోరటం జరిగిందని పేర్కొన్నారు. దీంతో అంగీకార పత్రాలపై 36 మంది అధికారులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు సంతకాలు చేయటం జరిగిందని వెల్లడించారు. వేజ్‌బోర్డు సమావేశాలు సంతోషకర వాతావరణంలో జరిగాయని, త్వరలో ఏరియర్స్ చెల్లింపు చేపట్టాలని కోరినట్లు మాదవ్ నాయక్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండేళ్ల చిన్నారి

*భూపాలపల్లి, మే20, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని భాస్కర్‌గడ్డ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు సంవత్సరాల రాణి అక్కడికక్కడే మరణించింది. భాస్కర్‌గడ్డ వద్ద బీహార్‌కు చెందిన నేహాశర్మ తన కూతురు రాణి కిరాణం షాపుకు వెళుతుండగా చింతల గణేష్ అనే వ్యక్తి అతి వేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి టక్కరి చేయటంతో రెండేళ్ల రాణి చనిపోయింది. నేహాశర్మ భర్త అమరజీత్ శర్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్ఐని సన్మానించిన నేతకాని సంఘం నాయకులు

*భూపాలపల్లిరూరల్, మే20, ప్రభాతవార్త*



మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్ బెస్ట్ ఇన్వేస్టిగేషన్ ఆఫీసర్‌గా అవార్డు తీసుకున్న క్రమంలో శనివారం పట్టణంలో నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘంకు చెందిన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమాస భూమయ్య, బౌతు రాజేష్, బౌతు రమేష్, జాడీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

*భూపాలపల్లిరూరల్, మే20, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణం నుండి చత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్‌కు నూతన సూపర్ లగ్జరీ బస్ సర్వీస్‌ను శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో మేనేజర్ ప్రతీమారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, పలువురు కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కురవి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



కురవి, మే20, ప్రభాతవార్త
మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం భద్రకాళిసమేత వీరభద్రస్వామిని ఆయన సతీమని సీతామహాలక్ష్మితో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, విజయ్‌పుణ్యమూర్తి, శివుడు, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గుండ్రాతిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, సర్పంచన జంగిలి హరిప్రసాద్, నాయకులు అనిల్‌రెడ్డి, సోమనర్సింహారెడ్డి, మల్లేష్, నాగేష్, పున్నయ్యలు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

# గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలి

కురవి, మే20, ప్రభాతవార్త



రెండోవిడత గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పర్వబోయిన మహేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీని వేగవంతం చేసి నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని ఈ నెల 22న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాలో గొల్లకుర్మలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గౌడసంఘం అధ్యక్షునికి సన్మానం

మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త



ఇటీవల తెలంగాణ గౌడసంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జెర్రిపోతుల వెంకన్నగౌడ్‌ని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఘనంగా సన్మానించారు. ఆహర్నిశలు కష్టపడి పనిచేసే తత్వం ఉన్న వెంకన్నకు సంఘం జిల్లా అధ్యక్ష పదవి దక్కడం సంతోషకరం అన్నారు. సంఘం అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు సమ్మెట వెంకన్నగౌడ్, గొర్రె వెంకన్న, నలమాస రవి, అయిలి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



గార్ల, మే20 ప్రభాతవార్త:
కాంటాలుపెట్టి ధాన్యం కొనుగోలు, ధాన్యం బస్తాల తరలింపులో సంబంధత అధికారులు నిర్లక్ష్యం వీడి వేగవంతం చేయాలని అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, మాళోత్ వెంకట్‌లాల్, గుగులోత్ సక్రు, వై.కృష్ణారెడ్డి అన్నారు. శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానికమార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోలుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలిదుమారం, వర్షాలతో కష్టపడి పండించిన పంటకాస్తా దెబ్బతిన్నాయని, దీనికి తోడు కొనుగోలు కోసం రోజులతరబడి ధాన్యం ఆరబోసి ఎదురుచూస్తున్నా కొనుగోలు చేయడంలో నత్తనడక సాగిస్తున్నారని ఆరోపించారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఆరబోసిన ధాన్యం కాస్తా తడిసిపోయి రైతుకు మరింత నష్టం వాటిల్లే పరిస్థితులు దాపురిస్తాని సూచించారు. ఇప్పటికైనా సంబందింత అధికారులు యాసంగి వరిధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మాగంలోకేష్, అజ్మీరవెంకన్న, భీముడు, రవి, తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతుల ఇబ్బందులు



కురవి, మే20, ప్రభాతవార్త
ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం లారీలను పంపకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సిపిఐ బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యపు కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించిన ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలు, రైతుల ఇబ్బందుల పట్ల స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం రవానా చార్జి ఒక బస్తాకు రూ.7 మాత్రమే చెల్లిస్తుందని ప్రైవేటు ట్రాక్టర్‌తో రైతు తరలించడం వల్ల ఒక్క బస్తాకు 18రూపాలయ అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం అకాల వర్షాలు పొంచి ఉన్న క్రమంలో లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించి ధన్యాన్ని మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో పాగుల శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీలెక్కింపు



గార్ల, మే20 ప్రభాతవార్త:
స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మద్రిగూడెం గ్రామం సమీపన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేటవెంకటేశ్వర స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను శనివారం ఆలయంలో జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిణి నందన ం కవిత సమక్షంలో హుండీలెక్కింపు చేపట్టారు. ఈసందర్భంగా అధికారిని మాట్లాడుతు ఎండోమెంట్ ఆద్వర్యంలో నిర్వహించిన స్వామి వారి బ్రహోత్సవాల హుండీ లెక్కింపు అనంతరం ఆరు నెలల తదుపరి మద్రిగూడెం సర్పంచ్ భూక్యబుజ్జి, కమిటి సభ్యులు, అర్చకుల సమక్షంలో హుండీ కానుకలను లెక్కించడం జరిగిందని, భక్తులు హుండీలో స్వామివారికి సమర్పించుకున్న కానుకలు మొత్తం 3,40,315 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈహుండీ పైకమును దేవస్థానం ఖాతాలో జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూక్య బుజ్జి, మరిపెడ ఈఓ కె. వేణుగోపాల్, ఆలయ అర్చకులు, మాజీ దర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, భక్తులు, తదితరులున్నారు.

# ధర్మసత్రం భవననిర్మాణానికి లక్ష విరాళం

గార్ల, మే20 ప్రభాతవార్త:



మండల పరిధి మద్రిగూడెం సమీపంలో వెలసిన భూదేవి శ్రీదేవిసమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో నిర్మించతలపెట్టిన ధర్మసత్రమునకు చాత్తాద శ్రీవైష్ణవ బంధువుల సంఘం రాష్ట్రఉద్యక్షులు శ్రీమాన్ అశ్వాపురం వేణుమాధవ్ ఒకలక్షరూపాయలు విరాళంగా అందజేశారు. శనివారం ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ధర్మసత్రభవన నిర్మాణానికి ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, అర్చకులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో అలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, శ్రీమాన్ వేణుమాధవ్ దంపతులు, కుటుంబసభ్యులు, బంధువులు, అర్చకులు, భక్తులు, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# మనసున్న మహరాజు సిఎం కేసీఆర్



మరిపెడ, మే20, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహరాజు అని విఆర్ఏ సంఘం మండల అధ్యక్షుడు తూళ్ల హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్ధీకరణ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మరిపెడ మండల విఆర్ఏల సంఘం నాయకులు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రాధాన్యత క్రమంలో అమలుచేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారము న్నారు. ఇనాళ్ల తమ బాధను గుర్తించి రెగ్యులరైజ్ చేయడం సంతోషంగా ఉందని విఆర్ఏల సంఘం తరుపున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు జాని, బాబుమియా, సుధాకర్, సువర్ణ, దిలీప్, వినయ్, రమేష్ పాల్గొన్నారు.

# బాలునాయక్‌కు సేవారత్న జాతీయ అవార్డు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే20, ప్రభాతవార్త
ప్రముఖ సామాజిక వేత్త, గ్లోబల్ పీస్‌ఫౌండేషన్, బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య బాలునాయక్‌ను సేవారత్న జాతీయ అవార్డు వరించింది. గత 22సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో త్రౌన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్‌నెషనల్ సంస్థ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బిషప్ చింత దేవిడ్‌జాన్, డాక్టర్ బిషప్ సింగం విల్సన్, ఇనోక్ ప్రభాకర్, జాన్ నెల్సన్‌ల చేతుల మీదుగా బాలునాయక్ సేవారత్న జాతీయ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా అతని స్నేహితులు కిషన్‌లాల్‌రాజ్‌పుత్, గుగులోతు వేణుగోపాల్‌నాయక్, భూక్య సురేందర్‌నాయక్, రుపిరెడ్డి నవీన్‌రెడ్డి, వీరన్న, భాస్కర్‌నాయక్, భసిరుద్దిన్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. బాలునాయక్ మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తనపై ప్రజాసేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు.

# జాబ్‌మేళకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త
జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ పథకం కింద జాబ్‌మేళా నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువత నుండి కిసాన్ పరివార్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలకై మహబూబాబాద్‌తోపాటు ఇతర జిల్లాలో పనిచేయుటకు ఈ నెల 30న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే ధృవపత్రాల పరిశీలన, రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయబడునని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 246ఖాలీలకు గాను 18విభాగాల్లో ప్రతి విభాగానికి అర్హతలను బట్టి ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

# రావిరాలలో విషాదం.. కంటతడిపెట్టిన 'వద్దిరాజు' కుటుంబం

**పాడెమోస్తూ అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపి రవిచంద్ర**

నెల్లికుదురు, మే 20, ప్రభాతవార్త





మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన గోరంట్ల భద్రయ్య (52) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రంలో మృతి చెందటంతో శనివారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామం రావిరాల గ్రామానికి తీసుకురాగా, గాయిత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీలో పనిచేసె భద్రయ్య మరణవార్త తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహోదరులు వద్దిరాజు కిషన్, దేవేందర్, వెంకన్న కుటుంబ సభ్యులలతోపాటు మానుకోట మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి హుటాహుటినా రావిరాల గ్రామానికి చేరకుని మృతదేహాన్ని సందర్శించి తీవ్ర దిగ్భాంతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుని అంతిమయాత్రలో స్వయంగా ఎంపి రవిచంద్ర, కిషన్ సహోదరులు పాడెను మోస్తూ, దహన సంస్కారాలు పూర్తి అయ్యేంత వరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. తమకుఎంతో నమ్మకస్తుడిగా ఉన్న భద్రయ్య మరణం తమ కుటుంబాన్ని ఎంతో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మృతదేహాన్ని సందర్శించిన పలువురు...**

మృతుడు గోరెంట్ల భద్రయ్య మృతదేహాన్ని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, స్థానిక జడ్పీటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రామచందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాపారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎదెళ్ళి యాదవరెడ్డి, వైఎస్సార్ టిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాడేం శాంతికుమార్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ఖమ్మం జిల్లా టియుడబ్ల్యుజె (143) యూనియన్ అధ్యక్షులు పార నాగేశ్వర్‌రావు, ఎంకెజేయూ మహబూబ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు ఉబ్బని అనీల్, దార్ల రాంమూర్తి, కేసముద్రం పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మధిన వేడుక

**-అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

నెల్లికుదురు, మే 20, ప్రభాతవార్త





మహబూబాబాద్ శాసన సభ్యులు బానోతు శంకర్‌నాయక్ జన్మధిన వేడుకను మండల కేంద్రంలోని మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జన్మధిన వేడుకను పురస్కరించుకుని మండల కేంద్రంలోని భారాస పార్టీ కార్యాలయంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో దాదావు వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. కాగ ఎమ్మెల్యే జన్మధినంను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలతో బస్టాండ్ పరిసరాలు నిండిపోయాయి. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, జడ్పీటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి, గుండా వెంకన్న, రైతు భంధు జిల్లా, మండల కన్వీనర్‌లు భూక్య బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, తొర్రూరు ఎఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బీముడు, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, పులి రామచంద్రు, నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు ఆదిరెడ్డి, జంగ వంశీ, పెరుమాండ్ల ఉపేందర్, వెన్నం సుధాకర్, వెన్నం క్రాంతి, యాది రాజులతోపాటు వివిద గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు :**

మండలంలోని నల్లగుట్టతండ శివారు దుర్గమ్మ దేవాలయం నుండి జామతండ వరకు రూ.1కోటితో బిటి రోడ్డు నిర్మాణం పనులకు, మండలంలోని కాశ్యతండాలో రూ.15.50లక్షలతో చేపడుతున్న మండల పరిషత్ పాఠశాలలో మన ఊరు..మనబడి పనులను ప్రారంబించారు, కాశ్యతండాలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సింహులగూడెంలో రూ.220 లక్షలతో చేపడుతున్న 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు భూమి పూజా కార్యక్రమంను శనివారం స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, జడ్పీటీసి మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, తొర్రూరు ఎఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, రైతు భంధు జిల్లా, మండల కన్వీనర్‌లు భూక్యబాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డిలతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు బుజ్జివెంకన్న, ఉప్పలయ్య, ఎంపిటీసి క్రిష్ణయ్యలతోపాటు పలువురు మండల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో..**

ఇనుగుర్తి : మండల కేంద్రంతోపాటు మండలంలోని చిన్ననాగారం గ్రామ ముత్యాలమ్మ ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ జన్మధిన వేడకను ఘనంగా నిర్వహించి, ముత్యాలమ్మ తల్లివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్ యాదవ్, ఆత్మ డైరెక్టర్ కుమార్, దాసరి ప్రకాష్, గ్రామ రైతు కోఆర్డినేటర్ బైర కొంరయ్య, చెడుపాక యాకుబ్, బొబ్బలి ముత్తయ్య, గుండ్ల శరత్, గుండ్ల సునీల్, బైర రమేష్, చెడుపాక శ్రీనులతోపాటు పలువురు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన :**

మండలంలోని మీఠ్యాతండా నుండి పంతుల తండ మీదుగా ఎర్రబెల్లిగూడెం రోడ్డును కలుపుతూ రూ. 2.19లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డుపనులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా నెల్లికుదురు, ఇనుగుర్తి ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.

## రైతుల ఉసురుతో కేసీఆర్ సర్కార్ పతనం

తొర్రూరు రూరల్, మే20, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చి కొనుగోలు కేంద్రాలకు తీసుకోస్తే కేసీఆర్ సర్కార్ అసమర్థత, చేతగానితనం వల్ల రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని వారి ఉసురు తగిలి కేసీఆర్ సర్కార్ పథకం కావడం ఖాయం అని మహబూబాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. శనివారం స్థానిక విశ్రాంతి భవన్‌లో పల్లెకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రదాని మోడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే సంకల్పంతో కృషిచేస్తుందన్నారు. గతంలో రైతులు యురియా కోసం క్యూలో నిలబడడంగాని చెప్పులు పెట్టడం, పాసుపుస్తకాలు పెట్టి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి ఉండేదని మోడి సర్కార్ వచ్చి పూర్తిగా మార్పివేసిందన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా మోడి సర్కారు కృషిచేస్తుందన్నారు. మండలంలో మిల్లర్లు ట్రాక్టర్‌కు పదివేలు వసూలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తక్షనమే స్పందించి రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, మోడపల్లి సోమన్న, పైండ్ల రాజేష్, కాగు నవీన్, సంతోష్, శివ, శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, మే20, ప్రభాతవార్త



డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో తొర్రూరు లయన్స్‌క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. క్లబ్ అధ్యక్షునిగా కందగట్ల సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రేవూరి శ్రీధర్, కోశాధికారిగా పద్మం యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్న లయన్స్‌క్లబ్‌లో భాగస్వాములు అయినందున సంతోషకరంగా ఉందన్నారు. తద్వారా ప్రజలకు మరింత సేవ చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన పిఎస్టి, బోర్డు సభ్యులకు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరుశురాములు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పొకల చందర్, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ఆర్.వెంకన్న, వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, తరుణి, వాజినపల్లి దీప, శైలజ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నెల్లికుదురు, మే 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్నటువంటి 23వేల మంది విఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తామని క్యాబినేట్‌లో సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల శనివారం మండల కేంద్రంలో విఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు బాస్కర్‌తో పాటు పలువురు విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## ఎరుకల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

తొర్రూరు రూరల్, మే20, ప్రభాతవార్త



ఎరుకల సామాజికవర్గ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి కోరారు. శనివారం డివిజన్‌కేంద్రంలో ఎరుకల సంఘం నాయకుడు, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు నడిగడ్డ యాదగిరి ఆయన కుమార్తె నడిగడ్డ శివానిల ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరుకల కులస్తులు ఇప్పటికీ గంపలు అల్లడం, పందుల పెంపకంతోనే జీవితాలను గడుపుతున్నారన్నారు. ఎరుకల కులస్తులు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సయ్యద్ చాంద్‌బాషా, ఎలగందుల సంతోష్‌కుమార్, ప్రదీప్‌రెడ్డి, జితేందర్, మహేందర్, రాజశేఖర్, అశోక్, సంపత్, శ్రీనివాస్, ఎల్లేష్, వెంకన్న, సోమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సుడిగాలి పర్యటన



**గూడూరు, మే 20, ప్రభాతవార్త**
మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శనివారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయన తన జన్మదినాన్ని పురస్కరించుకొని పలు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రభుత్వ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఆయనతో కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు. గజమాలలతో సత్కరించారు. మండలంలోని మల్లన్నగూడెం, హనుమాన్‌తండా, మట్టెవాడ, ఊట్ల, మచ్చర్ల , గూడూరు, ఏపూరు, చక్రుతండా, జంగుతండా, తీగలవేణి గ్రామాను ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణాలకు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. మన ఊరు–మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన నిర్మాణాలను ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాలలో కూడా అక్కడి బిఆర్ఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పోటా పోటీగా ప్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్‌లు ముక్క లక్ష్మణ్‌రావు, ఈసం సంధ్య, సపావట్ రాజు, మౌనికదిలీప్‌నాయక్, మంగ బాలాజి, శైలజ, ఎంపిటిసి సరిత, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, పిఆర్‌డిఇఇ రాజలింగం పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థుల ప్రతిభకు ఈ ఎగ్జిబిషన్ నిదర్శనం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఆర్ట్ ఎగ్జిబిషన్ తెలంగాణ సాంఘీక,గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో క్రియేటివ్ హారిజన్స్ పేరుతో ఆర్ట్,ఫోటోగ్రఫీ ప్రదర్శనను నిర్వహిస్తోంది.రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.క్రియేషన్ హారిజన్స్ అనేది సృష్టి ఆర్ట్ గ్యాలరీ మధ్య ఒక సహకార ప్రదర్శన,ఇందులో తెలంగాణ సాంఘీక,గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీస్ విద్యార్థులు రూపొందించిన ప్రింట్లు, పెయింటింగ్‌లు, ఫోటోగ్రాఫ్‌ల ఆకర్షణీయమైన కలగలుపు ఉంటుంది.ఈ ఎగ్జిబిషన్ నుషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, వికలాంగుల సంక్షేమం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఎస్సీడిడి సెక్రటరీ రాహుల్ బొజ్జా,గిరిజన సంక్షేమ కమిషనర్ డా.క్రిస్టినా చోంగ్తు టిఎస్/టిడబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ డి రోనాల్డ్ రోస్‌తో సహా పలువురు గౌరవనీయ అతిథులు హాజరయ్యారు.గతంలో రాష్ట్రం నిర్వహించిన వర్క్‌షాప్‌ల ద్వారా పిల్లలతో సంభాషించిన సీనియర్ కళాకారుల ప్రదర్శన ఎగ్జిబిషన్‌లో ఉంచారు.ఈ ఈవెంట్‌లోని అనేక రకాల పరిశ్రమల నాయకులు,వివిధ నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులు అలంకరించారు.నిర్వాహకులు ప్రదర్శన నిర్వహణలో వారి అద్వితీయమైన ప్రయత్నాలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందనలు తెలిపారు.విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ అంకితభావంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# 22న జగిత్యాల జిల్లా బంద్ సక్సెస్ చేయాలి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఆరుగాలం రైతన్నలు కష్టించిన పంటలను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లోకి పోతే మిల్లర్లు తాలు తప్ప పేరిట రైతులను దోపిడి చేస్తున్నారని ప్రభుత్వ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని దోపిడిని నిరసిస్తూ ఈ నెల 22న తలపెట్టిన జగిత్యాల బంద్‌ను అన్నివర్గాల ప్రజలు బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా రైతాంగం ప్రజలను కోరారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఆరుగాలం ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి చేతికి అందిన తర్వాత కూడా కొనుగోలు కేంద్రాల్లో తమ తాలు,తప్ప,తరుగు పెరిట పెడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు.గతానికి నేటికి నిబందనలలో తేడా లేకపోయినా గతం కంటే నాణ్యమైన ధాన్యం అందిస్తున్నా తాలు తప్ప పేరుతో క్వింటాలుకు 5 నుంచి 10,8,9 కిలోలు అధిక తూకం వేస్తున్నటువంటి పరిస్థితి కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తోందన్నారు.దీనిపై ఎన్ని నిరసనలు తెలిపినా ప్రభుత్వ యంత్రాంగం చేసే చర్యలు ప్రకటనల వరకే పరిమితమవుతున్నాయని అన్నారు. ఆచరనలో పూర్తిగా విఫలం కావడంతో రైతులు ఆరుగాలం పండించిన కష్టాన్ని మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నేడు ఉందన్నారు.గత్యంతరం లేని పరిస్థితిలో జగిత్యాల జిల్లా రైతాంగం తరుపున 22న సోమవారం రోజున జిల్లా బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లా బంద్‌కు అన్ని వర్గాలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు పలికి ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేల రైతుల పోరాటానికి సహకరించాలని జగిత్యాల జిల్లా రైతాంగం కోరారు.ఇందులో జిల్లా రైతులు మ్యాకల మహేష్,కొట్టాల మోహన్‌రెడ్డి, వేముల కరుణాకర్, క్యాతం సాయిరెడ్డి, సామిరెడ్డి, బుచ్చిరెడ్డి,బందెలా మల్లయ్య, మెక్కొండ రామిరెడ్డి, నర్సా రెడ్డి, రాకేష్,అఖిల్,రమేష్‌లు ఉన్నారు.

# జగిత్యాల జిల్లా బంద్‌ను విజయవంతం చేయండి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో శనివారం రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమవారం జగిత్యాల జిల్లా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మండల రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైస్ మిల్లులు తప్ప తాళు పేరుతో 5 నుంచి 10 కిలోలు అదనంగా కోత పెట్టడం సరైంది కాదని అన్నారు.సోమవారం జరిగే బంద్‌కు వ్యాపారవేత్తలు,వాణిజ్య సంస్థలు,వివిధ రాజకీయ నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు,రైతులు,రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డం జీవన్‌రెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి,బండ నంసింహారెడ్డి, రాజిరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థికసాయం



**కేసముద్రం (ఇనుగుర్తి), మే 20, ప్రభాతవార్త**
పక్షవాతానికి గురై అనారోగ్యంతో భాధపడుతున్న ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన పోలోజు రాంబాబుకు అతని బాల్యమిత్రులు ఆర్థికసాయమందించి ధైర్యం చెప్పారు. రాంబాబుతో పాటు చదువుకున్న 1985–86 బ్యాచ్ పదవ తరగతి మిత్రులంతా కలిసి శనివారం ఆయనను కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకొని ధ్యైర్యం చేప్పారు. ఈ సందర్భంగా వారంతా కలిసి సమకూర్చుకున్న రూ.10వేల నగదును రాంబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసారు. ఈ కార్యక్రమంలో తిరునగరి కృష్ణమాచారి, వద్దిరాజు వెంకటేశ్వర్లు, పంజాల వాసుదేవ్, వద్దిరాజు చిన్న వెంకన్న, బైరు మల్లేషం, పరిపాటి నర్సిరెడ్డి, సిహెచ్ యాకన్న, బైరు వెంకటేశ్వర్లు, డి. యాకయ్య పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ సమస్యలు పరిష్కరించాలి




**కేసముద్రం, మే 20, ప్రభాతవార్త**
కేసముద్రం రైల్వే స్టేషన్‌లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ఆ శాఖ తక్షణ చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం స్టేషన్‌మాస్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. కేసముద్రం రైల్వే స్టేషన్ నుండి ప్రతినిత్యం వందలాది మంది వివిధ ప్రాంతాలకు రైళ్లలో ప్రయాణిస్తుంటారని, స్టేషన్‌లోని రెండవ ప్లాట్‌ఫారమ్ మీద మరుగుదొడ్లు, మూత్రశాలలు, త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రయాణీకులు ఇబ్బందులు తొలిగించాలన్నారు. వెంటనే ఈ దిశగా చర్యలు చేపట్టాలని, లేని తీరుకు వాటి సాధన కొరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్, బోలకొండ సూరయ్య, నేరడ వీరస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కేసముద్రం, మే 20, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలాన్ని సందర్శించిన ఎమ్మెలే ్యను ఘనంగా గజమాలలతో సత్కరించి ఆయనతో కేక్ కట్ చేయించారు. బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పట్ల అభిమానం చూపుతున్న కార్యకర్తలందరిని కంటికి రెప్పలాగా కాపాడుకుంటానన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విలేజి కేసముద్రంకు చెందిన శంకరాచారి కుటుంబాన్ని పరామర్శించి అతని కుమారుడు నిఖిల్ పేర రూ.35వేలు ఎఫ్‌డి చేసిన సర్టిఫికెట్‌ను అందజేసారు. ఈ వేడుకల్లో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, మే 20, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కేశవపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఇలా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసి ఎందరికో ఆదర్శనంగా నిలిచారని దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలుండాలని మొదట పోరాటం చేసింది అంబేద్కర్ అని గుర్తు చేశారు. తనకు జరిగిన అవమానం ఇంకెవ్వరికి జరగొద్దని దేశ న్యాయ మంత్రి అయాన్యక దళితులకు రిజర్వేషన్లను కల్పించిందని మన దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పెద్ద రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రాసి చరిత్రలో నిలిచిపోయారని ఈ రోజున ఇలా స్వేచ్ఛగా మనం ఈ ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామంటే ఆ పుణ్యం అంబేద్కర్‌దేనని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ నేతృత్వంలో మనమంతా పొందడం కోసమే 125 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని నిర్మించుకున్నామని జయంతి సందర్భంగా ఆ విగ్రహ ఆన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. దేశంలో ఇంత పెద్ద విగ్రహం ఎక్కడా లేదని కొత్తగా నిర్మించిన సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని దళితులకు నిజమైన ఆత్మబంధువన్నారు.





# కాళేశ్వరాలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి



**కాటారం, మే 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని శనివారం కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పరశోత్తం రుపాల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహచరులతో కాళేశ్వరం చేరుకున్న మంత్రికి పోలీసులు ప్రోటోకాల్ వందన స్వీకారం చేశారు. ఆలయం ప్రధాన గోపురం వద్దకు రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభ స్వాడతం పలికి గర్భాలయంలోకి ఆహ్వానించారు. నందికి, ధ్వజ స్థంబానికి ప్రణామం చేశారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కళ్యాణ మండపం వద్ద కేంద్ర మంత్రికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా ధర్మకర్తలు శాలువతో సత్కరించారు. వారివ వెంట బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, బిజేపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చిన్నారి కంటి నుండి ప్లాస్టిక్, బియ్యపుగింజలు ప్రత్యక్షం

## మూడు నెలల క్రితం కంటి నుండి దూది రావడం..

## ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి కాపాడాలని తల్లిదండ్రుల వేడ్కోలు





**గార్ల, మే20 ప్రభాతవార్త:**

కంటికి సంబందించి కంటి నుండి నీరుకారడం, కండ్లకలక, కంటిమంటలు, కండ్లువచ్చి ఎర్రబడి బూజులు కారడం సహజంగా ప్రాణం ఉన్న ప్రతిజీవికి జరుగుతుండటం సహజం అందరికి జరుగుతుండటం, చూస్తు, వింటు ఉంటాము. కాని జ్ఞానేంద్రియాల్లో అతిసున్నితమైన కంటి నుండి మనకు బయట కనిపించే దూది, బియ్యంపు గింజలు, ప్లాస్టిక్‌వ్యర్థం, చీపురు పుల్లలు రావడాన్ని చూడటం, వినడం ఒకవింతలా ఉంది కదూ.. ఇదివింత కాదు నిజంగా జరిగిన సంఘటన అది ఎక్కడో కాదు మహబూబాబాద్ జిల్లా గార్లమండలం పెద్దకిష్టాపురం గ్రామంలో ఆరేళ్ళ చిన్నారి కంటి నుండి రావడం సంచళనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే...మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామపంచాయితీకి చెందిన భూక్య దశ్రు దివ్య దంపతుల చిన్నపాప సౌజన్యబాయ్ చిన్నతనం మండల పరిధి చెద్దకిష్టాపురం గ్రామంలోని అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరుగుతు ఇక్కడే ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదుతుంది. పుట్టినప్పటి నుండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని గత మూడు నెలల క్రితం ఒకరోజు కన్ను నొప్పిగా ఉందని చెప్పగా కన్ను చూడగా దూది బయటకువచ్చిందని, ఇదిఎక్కడి వింత రోగమని భయాందోళనలకు గురై వెంటనే ఖమ్మంలోని ఓప్రవేటు కంటిఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించగా తగ్గిపోయిందని తల్లిదండ్రులు తెలిపారు. మరి కొన్ని రోజులు తర్వాత అదేవిధంగా కంటి నుండి పేపర్‌ముక్కలు, వెంట్రుకలు, చేతివేలు గోర్లు రావడం జరిగిందని, తిరిగి శనివారం పాపకంటి నుండి బియ్యపుగింజ, ప్లాస్టిక్, చీపురుపుల్లలు, బయట పడుతుందటం ఆందోళనకు గురైనట్లు తెలిపారు. ఈవిషయం గ్రామం మొత్తం వ్యాపించడంతో గ్రామస్తులు తండోపతండాలుగా తరలినారు. రోజు కూలీనాలీ చేసుకుంటు బ్రతికే పేదకుటుంబమని, ఈవింత రోగానికి మెరుగైన వైద్యం అందించి చిన్నారి ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు, బంధువులు కోరుతున్నారు.

# ముద్దునూరు గ్రామాన్ని సందర్శించిన నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు



**దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు విధానంను మండలంలోని ముద్దునూరుగ్రామంలో శనివారం నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో రైతుల మిర్చి పంటలు వరి ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫేసర్ అజిత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిర్చికల్లాలు, మిషన్ భగీరథ సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డు, స్మశానవాటిక గ్రామాల్లో అభివృద్ధి సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం పంటల వివరాలను ఉత్తరఖాండ్ విద్యార్థుల బృందం తెలుసుకున్నారు. వ్యవసాయ సాగు పద్దతుల విధానం రైతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ అభివృద్ధి సాంస్కృతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

# అతలాకుతలం అయిన నల్లబెల్లి మండలం

## ప్రధాన రహదారిపై కూలిన భారీ వృక్షాలు

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

## విద్యుత్ అంతరాయం

## పదుల సంఖ్యలో ఇంటి పైకప్పులు గాలి ఆర్పనం

**నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త**

శనివారం సాయంత్రం నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారీ గాడుపు దుమారం అకాల వర్షంతో ప్రజలంతా అతలాకుతలం అయ్యారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు కూలగా విద్యుత్ స్థంబాలు ఒరిగి విద్యుత్ అంతరాయం కలిగింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రేకుల ఇండ్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు గాడుపు దుమారానికి పైకప్పు లేచి చాలా దూరం వెళ్లి పడ్డాయి. దీంతో బాదితులు నిరాశ్రయులయ్యారు. మండల కేంద్రంలో భారీగా వీచిన గాడుపు దుమారానికి ప్రధాన రహదారిపై జన సంచారం ఉన్న ప్రాంతాల్లో రెండు చోట్ల భారీ వృక్షలు కూలడంతో ఆ సమయంలో జనం రోడ్ల మీద లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. చాలా చోట్ల ఆరబోసిన వరి ధాన్యం, మొక్కజొన్న పూర్తిగా తడిచి ముద్దయ్యాయి. మరికొన్ని చోట్ల కోతకు సిద్దంగా ఉన్న వరి చేళ్లలో వర్షపు నీరు చేరుకొని వడ్లన్ని రాలిపోయాయి. ఇటు ఇండ్లు దెబ్బతిన్న బాదితుల ఆక్రందన అటు అన్నదాతల కష్టాలు పలువురిని కంటతడిని పెట్టించాయి. గత 40 సంవత్సరాలలో ఇలాంటి ప్రకృతి వైపరిత్యం రావడం ఇదే మొదటి సారని ప్రకృతి కన్నెర్రతో మండల ప్రజలు అతలా కుతలం అవ్వడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



